

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 469 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 8 జూలై 2025 | వెల : 4/-



# వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు

- వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
- తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారు
- పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని
- "రాష్ట్ర మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టాం
- పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీల్లో.. వారితో ఇందిరా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయించాం
- మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం
- రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు
- వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటిన ఆయన ప్రతి మహిళ కూడా ఇంట్లో పెరడులో రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మీ రాజకీయ జీవితాన్ని మొక్కలు నాటడంతో ప్రారంభించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని మహిళకు 50కు పైగా సీట్లు వస్తాయని తెలిపారు. తాను మాత్రం ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు మహిళలకు ఇప్పించి గెలిపిస్తానని చెప్పుకొచ్చారు. మొక్కలు నాటి వనాలు ఏర్పాటు చేసినప్పుడే అభివృద్ధికి విలువ ఉంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకే తెలంగాణను పచ్చని వానాలకు కేరాఫ్ అడ్రెస్‌కుగా చేసేందుకు 18 కోట్ల మొక్కలు నాటే యజ్ఞం చేపట్టామన్నారు. "వనమహోత్సవం మంచి కార్యక్రమం, మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది. వనమే మనం - మిగతా3లో



## జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

- జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్
- దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.
- దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు
- జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే



- గతంలో పని చేసిన ముఖ్యమంత్రులంతా హుందాగా వ్యవహరించారు
- కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అలా కాదు
- రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదు
- సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు - మిగతా3లో

# ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం



- సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ నిమగ్నం
- ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన టీపీసీసీ..
- 10 జిల్లాల ఇన్‌ఛార్జ్‌లతో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ జూమ్ వేదికగా సమావేశం
- త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు



## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

- ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్
- పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశా
- ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా..
- తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నట్లు వెల్లడి



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

- పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశం
- ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదు
- 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# తెలంగాణ వేదికగా క్రీడలు నిర్వహించాలి

- కేంద్ర క్రీడాశాఖ మంత్రితో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చ
- క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు
- జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయి



న్యూఢిల్లీ

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ, ఖేలో ఇండియాపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు తెలుస్తోంది. - మిగతా3లో

# జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన



**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యుమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు. హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జన గణన కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మూడు అంచెల విధానాన్ని అవలంబిస్తున్నారు. ప్రతిదశలో జాతీయ శిక్షకుడు, మాస్టర్ శిక్షకుడు, ఫీల్డ్ ట్రైనర్ ఉంటారు. ఫీల్డ్ ట్రైనర్లు సుమారు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తాడు. జనాభా లెక్కల వేళ కౌంట్ మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి బ్లాక్‌కు ఓ ఎన్యుమరేటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జిల్లాలు, సబ్ జిల్లాలు, తహసిల్, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల యూనిట్లను ఏర్పాటు చేసిన మూడు నెలల తర్వాత సెన్సెస్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

# లగేజీ ప్యాక్ చేసుకున్నాం.. సీజేఐ నివాసం ఖాళీ చేస్తున్నాం



న్యూఢిల్లీ: మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు.. రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్ల ఆరోగ్యం దృష్ట్యా .. బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి.. వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇల్లు పూర్తి అయిన సమాచారం అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా.. 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. షిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జీలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ.. తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెళ్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

## మెట్రో'లో జనం కిటకిట.. తొక్కిసలాట భయంలో..



మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘాట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ప్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్‌హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం



జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

**పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..**

బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## 'మహా'తీరంలో పాక్ నౌక? అంతటా హై అలర్ట్



ముంబై: మహారాష్ట్ర తీరంలో కలకలం చెలరేగింది. భారత నావికాదళ రాడార్ సముద్రంలో ఒక అనుమానాస్పద నౌకను గుర్తించగా, అది పాకిస్తాన్ ఫిషింగ్ నౌక అయివుండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్‌దండా తీరం సమీపంలో ఈ అనుమానాస్పద నౌక కనిపించిన దరిమిలా మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ తీరం వెంబడి భద్రతను మరింతగా పెంచారు. తీరం వెంబడి పోలీసు దళాలను మోహరించారు. ముందు జాగ్రత్త చర్యగా రాయగఢ్ జిల్లాలో భద్రతను పెంచారని ఒక అధికారి తెలిపారు. ఆదివారం రాత్రి భారత నావికాదళ రాడార్ రెవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో అనుమానస్పద నౌకను గుర్తించింది. ప్రస్తుతం పోలీసులు, సముద్రతీర భద్రతా సిబ్బంది ఆ నౌక కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ), బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), నేవీ కోస్ట్ గార్డ్ సిబ్బంది అనుమానాస్పద నౌక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అంచల్ దలాల్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు తీరానికి చేరుకున్నారు. ఆ నౌకను చేరుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే వాతావరణం అనుకూలంగా లేని కారణంగా వారు వెనుదిరిగారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవను గుర్తించి, దానిని చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావడం లేదు.

## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

26/11 ముంబయి ఉగ్రదాడుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్ రాణా తన నేరాన్ని అంగీకరించాడు. అంతేకాదు.. పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశానని విచారణలో వెల్లడించాడు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సోమవారం ఓ కథనం ప్రచురించింది. ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా.. ప్రస్తుతం ఢిల్లీ తిహార్ జైలులో %చీ×ూ% కస్టడీలో ఉన్నాడు. అయితే ముంబై క్రైమ్ బ్రాంచ్ విచారణలో 2008 ముంబై ఉగ్రదాడుల్లో తన ప్రేమయం ఉన్నట్లు అంగీకరించాడు. అంతేకాదు తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడించాడు. లష్కరే తోయిబా కేవలం ఉగ్రవాద సంస్థ మాత్రమే కాదని ప్రధానంగా ఓ గూఢచార సంస్థలా పనిచేస్తుందని తహవూర్ రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ముంబైలో ఇమ్మిగ్రేషన్ సెంటర్‌ను ఓపెన్ చేయాలన్న ఆలోచన తనదేనని, ఆ కార్యాలయం ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలను వ్యాపార ఖర్చులుగా చూపించానని, 2008 నవంబర్‌లో జరిగిన ముంబయి దాడుల సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని, అది ఉగ్రవాదుల ప్రణాళికలో భాగమే అని అంగీకరించాడు. దాడులకు ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వంటి ప్రదేశాలను స్వయంగా పరిశీలించినట్టు తెలిపాడు. అంతేకాదు.. ఈ దాడులు పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (%×ూ×%) సహకారంతోనే జరిగాయని తాను నమ్ముతున్నట్లు తహవూర్ రాణా వెల్లడించాడు. ఈ మేరకు ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది. ఇదిలా ఉంటే.. ముంబై దాడుల్లో తన ప్రమేయం లేదంటూ రాణా ఇప్పటిదాకా బుకాయిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. కానీ తాజా విచారణలో తన పాత్రను అంగీకరించడంతో పాటు పాక్ నిఘా వ్యవస్థ ప్రేమయం ఉండొచ్చన్న వ్యాఖ్యలు ఈ కేసును కీలక మలుపు తిప్పేలా కనిపిస్తున్నాయి.

## త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్..

గవర్నర్‌ను కలిసిన తిప్రా మోతా చీఫ్

కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ ఎమ్మెల్యే హెచ్చరిక

సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు



**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.

కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.

మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్‌టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. 33 సీట్ల ఆధిపత్యంతో తిరిగి అధికారంలోకి వచ్చాయి.

కాగా, గత ఏడాది మార్చిలో కేంద్రం, త్రిపుర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత బీజేపీ, ఐపీఎఫ్‌టీ సంకీర్ణ ప్రభుత్వంలో టీఎంపీ చేరింది. అయితే కూటమి ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని తాజాగా ఆ పార్టీ భావిస్తున్నది.

# వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు

-మొదటిపేజీ తరువాయి

మనమే వనం అన్నారు పెద్దలు. వనం పెంచినప్పుడే అభివృద్ధి పథం వైపు నడుస్తాం. అందుకే ఇవాళ అటవీ శాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటాలని బృహత్తర కార్యక్రమం తీసుకున్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారని రేవంత్ గుర్తు చేశారు. అదే తల్లులు రెండేసి మొక్కలు నాటితే కచ్చితంగా తెలంగాణ హరితవనంగా మారుతుందని ఆకాంక్షించారు. "మహిళలు, విద్యార్థులు, అధికారులు, మంత్రులు అందరూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగమయ్యారు. అయితే నేను ప్రత్యేకంగా మా అక్కల్ని చెల్లెళ్లను విజ్ఞప్తి చేస్తున్నాను. పెరుడులో రెండు చెట్లు పెంచితే ఎంతో అద్భుతంగా ఉంటుంది. అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని ప్రధానమంత్రి అన్నారు. అదే తల్లి కూడా రెండు మొక్కలు నాటి పెంచితే తెలంగాణ మొత్తం హరితవనం అవుతుంది. ఆకుపచ్చ తెలంగాణగా మారుతుంది. అమ్మ పర్యవేక్షణలో ఏం చేసినా రక్షణ ఉంటుంది." మహిళలకు ఎలాంటి బాధ్యతలు అప్పగించా విజయం వరిస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి. అందుకే ప్రజాపాలనలో అన్నీ మహిళల కేంద్రంగానే చేపడుతున్నట్టు తెలిపారు. వ్యాపారాల్లో కూడా మహిళలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. " అమ్మ ఆదర్శ పాఠశాల పేరు మీద గ్రామాల్లో పాఠశాలల నిర్వహణ బాధ్యత ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల అటెండెన్స్ ఉపాధ్యాయులు తీసుకుంటే గురువుల వచ్చారో లేదో మహిళలు చూస్తున్నారు. ఒకప్పుడు సోలార్ వ్యాపారం పెట్టాలంటే అదానీల వైపు చూడాల్సి వచ్చేది. ఇప్పుడు వాటిని స్వయం సహాయక సంఘాలకు ఇచ్చం. ఇవాళ ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. అమ్మవారి ఇంటికి వెళ్లాలన్నా అమ్మవారిని దర్శించుకోవాలన్నా కుమారుడికో భర్తకో డబ్బులు అడగాల్సి వచ్చేది. ఇప్పుడు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇలా ప్రయాణం చేయడమే కాదు... ఆడబిడ్డలే ఆర్టీకి కిరాయి బస్‌లు ఇస్తున్నారు."హైటెక్ సిటీ అంటే విప్రో, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు గుర్తుకు వస్తాయన్నారు రేవంత్ రెడ్డి. కానీ హైటెక్ సిటీకి మించేలా మహిళలకు భారీ స్థలం కేటాయించి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. మదు ఎకరాల స్థలం ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులను అమ్మేందుకు అవకాశం కల్పించామన్నారు. " ఇవాళ హైటెక్ సిటీ అంటే విప్రో . మైక్రోసాఫ్ గుర్తుకు




వస్తాయి. కానీ అక్కలకు మూడున్నర ఎకరాలలో స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి పేరుతో అప్పగించాం. అక్కడ వారి తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవచ్చు. ఎందుకో మీడియా దీనిపై దృష్టి పెట్టడం లేదు. మొన్న నిర్వహించిన భారత్ సమ్మిట్‌కు వచ్చిన ప్రపంచ స్థాయి ప్రతినిధులు అక్కడకు వెళ్లారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారంతా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని అభినందించారు." రాష్ట్రంలో మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు రేవంత్ రెడ్డి. దీనికి మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 65 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయని వీటిని కోటికి పెంచాలని సూచించారు. వారికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక రాయితీలు ఇచ్చి కోటీశ్వరులను చేస్తామన్నారు రేవంత్. "స్వయం సహాయక సంఘాలు 65 లక్షళ మంది ఉన్నారు. దీన్ని కోటికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గతంలో 18 ఏళ్ల పైబడి 60 ఏళ్ల లోపు ఉన్న వాళ్లకే ఈ సంఘాల్లో చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ వయసును 17 ఏళ్లకు తగ్గించాం. 17ఏళ్లకుపైబడిన వాళ్లు ఎవరైనా మహిళలు ఈ సంఘాల్లో చేరొచ్చు. పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తక్కువగా ఉన్నాయి. తెలిసిన వారందర్నీ సంఘాల్లో చేర్చాలని రిక్వస్ట్ చేస్తున్నాను." ఆత్మగౌరవంతో బతికేందుకు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు రేవంత్. గత పదేళ్లు మహిళల గురించి పట్టించుకున్న వారు లేరని వాపోయారు. "ఆడబిడ్డలకు సన్నబియ్యం ఇస్తున్నాం. ముఖ్య మంత్రి, మంత్రులు, అధికారులు ఏ బియ్యం తింటున్నారో అవే ఇస్తున్నాం. ఆడబిడ్డలను మేలు జరగాలని ఆత్మగౌరవంతో బతకాలని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. పదేళ్లు ఏనాడు ఆడబిడ్డలను పట్టించుకోలేదు. ఐదేళ్లు మంత్రివర్గంలో వారికి స్థానమే లేదు. ఈ మీటింగ్‌లో ఆడబిడ్డలు కూర్చొని ఉంటే మగవారు నిలబడే ఉన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇలానే ఉంటుంది." వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా 60మంది మహిళలు అసెంబ్లీలో కూర్చుంటారని రేవంత్ తెలిపారు. అందుకు తగ్గట్టుగా మహిళలు నాయకులుగా ఎదగాలని అన్నారు. ఇంట్లో రెండు మొక్కలు నాటి రాజకీయ నాయకులుగా ఎదిగే కార్యచరణకు శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. " ఇందిరమ్మ ఇచ్చిన రిజర్వేషన్లు ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు చోటు లభించింది. చాలా మంది నాయకులుగా ఎదిగేందుకు దారి దొరికింది. ఇప్పుడు తొందరలో ఎమ్మెల్యేలకు రిజర్వేషన్లు రాబోతున్నాయి. 153 సీట్లలో చట్టప్రకారం 50కిపైగా సీట్లు మహిళలకు వస్తాయి. నేను ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు ఆడబిడ్డలకు ఇప్పిస్తాను. మంచి పేరు తెచ్చుకోండి. ఎమ్మెల్యే సీటు ఇచ్చి గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా. ఇల్లు నడిపిన వాళ్లు ప్రభుత్వాలు బాగా నడుపుతారు. చెట్లు నాటడంతోనే ఈ ప్రక్రియను మొదలు పెట్టండి. రెండు చెట్లైనా నాటండి. అని పిలుపునిచ్చారు. అయితే లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీశక్తి వందన్ అధినియమ్'బిల్లును గతంలోనే పార్లమెంటులో ఆమోదం పొందింది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల చట్టం అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లు ముమ్మాటికీ తమదేనని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటోంది. ప్రస్తుత లోక్‌సభలో 82 మంది మహిళలున్నారు. రిజర్వేషన్ల చట్టంతో ఈ సంఖ్య 181కి చేరే అవకాశం ఉంది. లోక్‌సభలో, శాసనసభల్లో 33 శాతం సీట్లను మహిళలకు రిజర్వ్ చేస్తారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఈ సీట్లను భర్తీ చేస్తారు. రాజ్యసభలో, రాష్ట్రాల శాసన మండలిలో ఈ రిజర్వేషన్లు వర్తించవు.

# ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి

**హైదరాబాద్:** కొత్త టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ త్వరగా కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ నిర్దేశించారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీలని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో



ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వీవీపీ కమిషనర్, డీహెచ్‌ను అడిగారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు మంత్రి దామోదర రాజనరసింహ. ఆయా ఆస్పత్రుల్లో ఉన్న ప్లేట్‌లెట్ సపరేషన్ మిషన్లు మంచిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్స్ హబ్స్‌లో అన్నిరకాల టెస్టులు, స్కాన్లు చేయాలని మంత్రి నిర్దేశించారు. ఒక్క టెస్టు కోసం కూడా పేషెంట్‌ను బయటకు పంపించొద్దని, ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించాలని, 24 గంటల్లోగా రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లోనూ బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు.

# కొత్త ఆటోలపై కీలక రూల్స్, మాఫియాకు చెక్!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్. కొత్త ఆటోల కొనుగోలుపై ఆంక్షలను ఇటీవల ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. మాఫియాకు అడ్డుకట్టవేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. సిండికేట్‌లకు అవకాశం లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. అవుటర్ రింగ్‌రోడ్ పరిధిలోపు ఉన్న వాళ్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.ఈ మధ్యనే ప్రభఉత్వం 65 వేల ఆటో పర్మిట్‌లకు ఓకే చెప్పింది ప్రభుత్వం. ఇందులో ఎలక్ట్రిక్ ఆటోలు 20 వేలు ఉంటే 10 వేల ఎల్పీజీ, మరో 10 వేలు సీఎన్‌జీ పర్మిట్‌లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఎల్పీజీ, డీజిల్, పెట్రోల్ ఆటోలకు మార్పులు చేర్పులు చేసుకొని ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పర్మిట్‌లు ఎవరికి ఇవ్వాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జీవో 263కి అనుగుణంగా ఈ రూల్స్‌ను రూపొందించారు. హైదరాబాద్‌లో పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఆదివారం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది రవాణాశాఖ. తెలంగాణలోని ఏ డీలర్ వద్దైనా సరే ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. అయితే హైదరాబాద్‌లో ఆ ఆటో తిప్పాలనుకునే వారు మాత్రమ లోకల్‌గా డ్రైవింగ్ లైసెన్స్, ఓఆర్ఆర్‌లోపు అడ్రెస్ ప్రూఫ్ ఉండాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్టు కచ్చితంగా ప్రూఫ్‌లు ఇవ్వాలి. కొనుగోలుదారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లకే విడిచిపెట్టారు. వాహనం కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి ఆటో లేదా కారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పుట్టిన తేదీ, ఔటర్ పరిధిలో ఉంటున్నట్టు రెండు అడ్రస్ డాక్యుమెంట్స్ ఇవ్వాలి. ఆ తర్వాత వాహనం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతోంది. వాహనం కొనుగోలుదారు ఇచ్చిన వివరాలు సరిగా ఉంటే ప్రక్రియను ప్రారంభించి వాటిని సదరు డీలర్లు సీఎఫ్ఎస్‌టీ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. ఆ వివరాలను ఆర్టీఏ అధికారులు పరిశీలిస్తారు. 24 గంటల్లోనే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి ఇచ్చిన వివరాలు సరైనో కావో నిర్ధారించుకున్న తర్వాతే వాహనం కొనుగోలు ప్రక్రియ ముందుకెళ్తుంది. ఒకసారి ఆర్టీఏ అధికారులు సదరు వ్యక్తి వివరాలు నిర్ధారించిన తర్వాత డ్రైవర్లు వాహనం కొనుగోలు చేయాలి. ఈ కొనుగోలు కూడా 60 రోజుల్లో పూర్తి చేయాలి. ఆర్టీఏ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన 60రోజులు అంటే రెండు నెలలోపు ఆటో కొనుగోలు చేయకుంటే ఆ అనుమతులు ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. పర్మిట్లకు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పాత ఆటో పర్మిట్ ఉందని దాని స్థానంలో కొత్త ఆటో కొనేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఈ పర్మిట్‌ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ క్రియేట్ చేశారు. ఆటో కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ అడ్రెస్‌తోపాటు మరో అడ్రెస్ ప్రూఫ్ ఏదైనా చూపించాలి. ఇలా చూపించి పర్మిషన్ తీసుకున్న వ్యక్తులకు ఒకరికి ఒక ఆటో పర్మిషన్ మాత్రమే ఇస్తారు. గతంలో ఆ వ్యక్తి పేరుపై ఆటో రిక్షాలు ఉంటే మాత్రం అనర్హులుగా ప్రకటిస్తారు. తన పేరు మీద ఎలాంటి ఆటో పర్మిషన్ లేదని అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. నిరుపేదలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎక్కువ మంది లబ్ధిపొందాలని ప్రభుత్వం చూస్తోంది. ముందుగా వచ్చిన వాళ్లకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డీలర్లు కూడా ఆర్టీఏ అనుమతులు వచ్చిన వారికే ఆటోలు అమ్మాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి.

## ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌ల నియామకం

హైదరాబాద్: సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ నిమగ్నమైంది. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన టీపీసీసీ.. తాజాగా ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. 10 జిల్లాల ఇన్‌ఛార్జ్‌లతో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ జూమ్ వేదికగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విధివిధానాలను మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా ఇన్‌ఛార్జ్‌లంతా వెంటనే రంగంలోకి దిగాలని దిశానిర్దేశం చేశారు.

ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్‌లు..
ఖమ్మం – వంశీచంద్‌రెడ్డి
నల్గొండ – సంపత్ కుమార్
వరంగల్ – అడ్లూరి లక్ష్మణ్
మెదక్ – పొన్నం ప్రభాకర్
హైదరాబాద్ – జగ్గారెడ్డి
మహబూబ్‌నగర్ – కుసుమ కుమార్
ఆదిలాబాద్ – అనిల్ యాదవ్
కరీంనగర్ – అద్దంకి దయాకర్
నిజామాబాద్ – అజ్మతుల్లా హుస్సేన్
రంగారెడ్డి – శివసేన రెడ్డి

## తెలంగాణ వేదికగా క్రీడలు నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

## కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి




**హైదరాబాద్:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?"అని అన్నారు. అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

## కాళేశ్వరంపై నివేదిక సిద్ధం!.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేత

**హైదరాబాద్:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక దాదాపు సిద్ధమైంది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందించే అవకాశముంది. విచారణలో భాగంగా ఇప్పటి వరకు మొత్తం 115 మందిని కమిషన్ ప్రశ్నించి, వాంగ్మూలాలను నమోదు చేసింది. అంతేకాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలను కూడా క్రోడీకరించి పూర్తి నివేదికను సిద్ధం చేసి.. ఈ నెలాఖరు కల్లా ప్రభుత్వానికి అందించనుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే

-మొదటిపేజీ తరువాయి

సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## మహేష్ బాబుకు మళ్ళీ నోటీసులు.

**హైదరాబాద్ :** సాయి సూర్య డెవలపర్స్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక కమర్షియల్ యాడ్ చేశారు. హీరోలు యాడ్స్ చేయడం మామూలే. అందుకు గాను వాళ్లకు కోట్ల రూపాయల పారితోషికం లభిస్తుంది. యాడ్స్ వల్ల హీరోలకు లాభం అనుకుంటే పొరపాటే. అప్పుడప్పుడు కేసుల్లో కూడా వాళ్ల పేర్లు రావచ్చు. సాయి సూర్య డెవలపర్స్ స్టార్ట్ చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం మహేష్ చేసిన యాడ్ ఆయన పేరు కేసుల్లో రావడానికి కారణమైంది.సాయి సూర్య డెవలపర్స్, అలాగే సురానా గ్రూప్ కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి దాంతో ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్) విచారణ చేపట్టింది. ఆ కంపెనీ యాడ్ చేసిన మహేష్ బాబును విచారణకు రావాల్సిందిగా ఏప్రిల్ నెలలో నోటీసులు ఇచ్చింది.సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వెంచర్ కేసులో తాజాగా రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ నుంచి మహేష్ బాబుకు నోటీసులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా వెంచర్ స్టార్ట్ చేశారని, డబ్బులు కట్టిన వినియోగదారులకు స్థలాలు ఇంకా ఇవ్వలేదని సమాచారం. స్థలాలకు బదులు తాము కట్టిన డబ్బులు వెనక్కి తిరిగి ఇవ్వాలని కస్టమర్లు కోరగా అది కూడా సాయి సూర్య డెవలపర్స్ చేయలేదు దాంతో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ ను వాళ్ళు ఆశ్రయించారు. ఫిర్యాదులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా పేర్కొన్నారు.

# సంపాదకీయం

## అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా -మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝతీనెవ్ ×అ౦ఋ%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి ‘ఓపెన్ అప్ ఇండియా’ అనేది ‘స్టార్టప్ ఇండియా’ చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి -(జెనిటికల్లి మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు-) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

# ఆటల లోకానికి అంకితం చేసిన డిజిటల్ ఉత్సవం




డిజిటల్ పరిజ్ఞాన శతాబ్దంలో మానవ జీవితానికి వినోదం అనేది ఒక అంతర్భాగంగా మారింది. ఈ విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన అంశాల్లో వీడియో గేమ్‌లు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. వీడియో గేమ్‌లు సమాజాన్ని, టెక్నాలజీని, మనుషుల ఆలోచనా ధోరణిని మారుస్తున్న సాధనాలు. అవి వినోదాన్ని మాత్రమే కాకుండా, విద్యా, శిక్షణ, పరిశోధనా రంగాలలోనూ వాడబడు. తున్నాయి ఒకప్పుడు బాలల ఆటలుగా మాత్రమే భావించ బడిన వీటి ప్రాధాన్యం, కాలక్రమేణా అనేక మార్గాల్లో విస్తరించింది. టెక్నాలజీ, విజ్ఞానం, కళ, వ్యాపారం, విద్య - ఇలా అన్ని రంగాలను స్పృశిస్తూ ఒక ఆధునిక సంస్కృతి రూపంలో అభివృద్ధి చెందాయి. ఈ పరిణామాన్ని గుర్తించి, వీడియో గేమింగ్ రంగానికి అంకితంగా ప్రతి సంవత్సరం జూలై 8న ‘జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం’ నిర్వహించ బడుతోంది. వీడియో గేమ్ అనే పదం వింటేనే యువతలో ఉత్సాహం తారస్థాయికి చేరుతుంది. వీడియో గేమ్ అనే భావనకు మౌలిక రూపం దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఏర్పడింది. 1958లో అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త విలియం హిగిన్బోథమ్ రూపొందించిన ‘టెన్నిస్ ఫర్ టూ’ అనే సాధారణ ఆట, ప్రాథమిక వీడియో గేమ్‌గా గుర్తించ బడింది. 1972లో ‘అటారి’ అనే సంస్థ రూపొందించిన ‘పాంగ్’ అనే ఆట ఖతీఝుఽవ గేమ్ ప్రపంచాన్ని సంచలనానికి లోను చేసింది. అదే ప్రారంభం. ఆ తర్వాత గేమింగ్ రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. 1980ల నాటికి నింటెండో, సెగా వంటి బ్రాండ్ల ద్వారా ‘సూపర్ మారియో’, ‘డాంకీ కాంగ్’, ‘పాక్-మ్యాన్’, ‘టెట్రిస్’ వంటి గేమ్‌లు ఇంటింటికీ చేరాయి. మూడవ దశలో సోనీ ప్లేస్టేషన్, మైక్రోసాఫ్ట్ శఎశీఞ, నింటెండో ఔఱఱ వంటి గేమ్ కన్సోల్స్ ద్వారా గేమింగ్ ప్రపంచం మరో కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రోజుల్లో వీడియో గేమింగ్ కేవలం ఆటలకే పరిమితం కాకుండా, ఒక నైపుణ్య రంగంగా మారింది. ఆధునిక సాంకేతికత - గ్రాఫిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి పరిజ్ఞానాలతో వీడియో గేమ్స్ మానవ అనుభూతిని తాకే స్థాయికి చేరాయి. ఆన్‌లైన్ మల్టీప్లేయర్ గేమింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గేమర్లతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడుతోంది. మొబైల్ ఫోన్, క్లౌడ్ గేమింగ్ ద్వారా ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా గేమ్ ఆడే అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. సృజనాత్మకత, తర్క శక్తి, సమస్యల పరిష్కరణ నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయ పడతాయి.తాత్కాలిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక ఉల్లాసం కలిగించడంలో వీడియో గేమ్‌లు పాత్ర పోషిస్తాయి.గేమ్స్ ద్వారా విద్యను ఆకర్షణీయంగా మార్చడంలో ఉపయోగ పడుతున్నాయి.

వీడియో గేమ్‌లు సమాజంలో పలు విధాలుగా ప్రభావం చూపిస్తున్నాయి. శిశువయసు నుంచే సృజనాత్మకతను, వ్యూహాత్మక ఆలోచనను, తర్క సామర్థ్యాన్ని పెంపొందించే సాధనాలుగా ఇవి మారాయి. చురుకైన చేతి-కంటి సమన్వయం, వేగవంతమైన స్పందనలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలు - ఇవన్నీ కొంతవరకు వీడియో గేమింగ్ ద్వారా అభివృద్ధి చెందుతాయన్న విషయం పరిశోధనల ద్వారా తేలింది. అంతేగాక, విద్యా రంగంలోనూ గేమ్‌ల వినియోగం పెరుగుతోంది. భౌతికశాస్త్రం, గణితం, చరిత్ర వంటి అంశాలను ఆకర్షణీయంగా బోధించడానికి ఉపయోగపడే విద్యా గేమ్‌లు ప్రస్తుతం మరింత ప్రాచుర్యంలోకి వచ్చాయి. కళా రంగంలోనూ గేమ్‌లు విశేష ప్రభావం చూపుతున్నాయి. కథా నిర్మాణం, గ్రాఫిక్ డిజైన్, సౌండ్ ఇంజనీరింగ్ వంటి అంశాల సమన్వయంతో గేమ్‌లు కళాఖండాల్లా రూపుదిద్దు కుంటున్నాయి. అంతేగాక, వీడియో గేమ్ పరిశ్రమ ఈ యేటికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 220 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక వ్యవస్థగా మారిన సంగతి గణాంకాల ద్వారా వెల్లడవుతోంది. భారత దేశంలో గేమింగ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ, 2025 నాటికి 8 బిలియన్ డాలర్ల మార్కెట్‌ను అధిగమించ నున్నట్లు అంచనాలు ఉన్నాయి. వేలాది యువత గేమ్ డెవలప్‌మెంట్, డిజైన్, టెస్టింగ్ వంటి రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. అయితే వీడియో గేమింగ్ అతి ఎక్కువగా వినియోగించడం వల్ల శారీరక నిష్క్రియత, మానసిక ఒత్తిడి, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై దీనివల్ల తక్షణ స్పందనల అలవాటు, గమన దోషాలు, హింసాత్మకత వంటి దుష్ప్రభావా లుండవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి గేమింగ్ వినియోగంలో సమయపాలన, నియంత్రణ, వయస్సుకు తగిన కంటెంట్ ఎంపిక - ఇవన్నీ అత్యంత అవసరమైన అంశాలు. జూలై 8వ తేదీ ప్రతి సంవత్సరం వీడియో గేమ్‌ల సామర్థ్యాన్ని, ప్రజల్లో అవగాహన పెంచేలా, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించేలా జరుపుకోవాలి. ఈ రోజున గేమింగ్ చరిత్రను పరిశీలించడం, ఇష్టమైన ఆటలను ఆడడం, కొత్త గేమ్‌లను ప్రయత్నించడం, గేమ్‌ల రూపకర్తలకు కృతజ్ఞతలు తెలిపేలా సోషల్ మీడియాలో భాగస్వామ్యం కావడం వంటి చర్యల ద్వారా దినోత్సవానికి అర్థవంతమైన రూపాన్ని ఇవ్వవచ్చు. వీడియో గేమ్‌లు కేవలం కాలక్షేపానికి కాదు.. అవి మానవ మేధస్సు ప్రతిభకు, సాంకేతిక విజయానికి ప్రతిరూపంగా నిలుస్తున్నా యి. అవి బాధ్యతాయుతంగా ఉపయోగించబడినపుడు విద్య, విజ్ఞానం, సృజన, సంపద - అన్నింటికి మార్గదర్శిగా మారగ లవు. జూలై 8 - జాతీయ వీడియో గేమ్‌ల దినోత్సవం సంద ర్భంగా ఈ విషయాన్ని మనం మరోసారి గుర్తు చేసుకోవాలి.

# భావనలకు బాణీగా నిలిచిన భాషా ప్రవాహ కవి

తెలుగు సాహిత్య ప్రపంచంలో భావా వేశానికి పద రూపమిచ్చిన రచయితలలో నాయని సుబ్బారావు ప్రముఖులు. కవిగా, ఆలోచనా పరుడిగా, తాత్వికుడిగా, ప్రజా భావ జాలానికి ప్రతినిధిగా ఆయన రచనలు తెలుగు భాషకు ఒక గౌరవ చిహ్నంగా నిలిచాయి. 1899 అక్టోబరు 29 న ప్రకాశం జిల్లాలోని పొదిలి పట్టణంలో జన్మించిన ఆయన, సాహిత్యరంగంలో విశేష గౌరవం సంపాదించారు.ఆయన విద్యాభ్యాసం ఎంతోమంది సంపన్నుల సౌకర్యాలతో జరిగిన విద్య కాదు. ఎక్కువగా స్వయం కృషితో, అధ్యయనానికే జీవితం అంకితం చేసిన సుబ్బారావు బహుముఖ విజ్ఞానం ఆయన రచనల్లో ప్రతిఫలిస్తూ, భాషా శిల్పానికి భిన్నమైన విలువలు జతచేసింది. నాయిని రచనలు ఆలోచనాత్మకతకు, భావోద్వేగాలకు, తాత్వికతకు ప్రతిరూపంగా నిలుస్తాయి. ఆయన పదాల పరిమళం గుండెను తాకే సౌమ్యతతో కూడినదీ, ఆలోచనలను కదిలించే మాధుర్యంతో కూడినదీ. ప్రకృతి, ప్రేమ, భక్తి, మానవ సంబంధాలు, సామాజిక విలువలు వంటి అంశాలపై ఆయన కలం సాగింది. ఆయన రచనల్లో తెలుగు నేల ఆత్మ స్పష్టంగా ప్రస్ఫుట మవుతుంది. ఆంగ్ల కవుల ప్రభావం ఉన్నప్పటికీ, ఆయన మాటల్లో భారతీయత పుష్కలంగా పరవళ్లు తొక్కుతుంది. 1937లో వెలువడిన ‘సౌభద్రుని ప్రణయ యాత్ర’ కావ్యం సాహిత్య ప్రపంచానికి పరిచయమైన నాయిని తొలి ప్రథిత రచన. ఇది ప్రేమ భావోద్వేగాన్ని తేటతెల్లంగా, శిల్ప సంపన్నంగా ఆవిష్కరించిన కవిత్వ మణి కూటమి. ఆ తరువాత వచ్చిన ‘మాతృ గీతాలు’ (1939) మాతృ భక్తికి అక్షర రూపం. ‘వేదనా వాసు దేవము’ (1964) జీవన వేదనను నిశ్శబ్దంగా పలికించిన భావసంపన్న గాథ. ‘విషాద మోహనము’ (1970) లో విరహ వేదన, నిస్సహాయత లాంటి సూక్ష్మ మానసికా నుభూతులను మృదువుగా పాఠకుల హృదయాలలో జాగృతం చేశాయి. 1973లో వెలువడిన “జన్మభూమి” అనే మహాకావ్యం దేశభక్తికి అక్షర రూపంగా నిలిచింది. తల్లి భూమిపట్ల ప్రేమ, సమాజ బాధ్యత, దేశ సంఘర్షణలు, ప్రజాస్వామ్య విలువల ప్రతిబింబం వంటి అంశాల సమ్మిళిత రూపం ఈ కావ్యం. ఇది కేవలం కావ్యం మాత్రమే కాదు, భావజాల స్ఫూర్తికి ఒక అక్షర సాక్ష్యం. ఆయన రచనా శైలిలో గంభీరత, సరళత, భావసారంతో కూడిన పద ప్రయోగం, శబ్ద సౌందర్యం, భావలాలిత్యం కనిపిస్తాయి. ముఖ్యంగా ఆయన పదాలు %-% పాఠకులలో ఓ అంతర్మథనను, ఆత్మ సాక్షాత్కారాన్ని కలిగించే శక్తితో నిండినవిగా ఉంటాయి. భావోద్వేగాలు ఆయన కలంలో కదిలే నీరువంటి శుభ్రమైన ప్రవాహంగా పాఠకుని మనసును తడిపేస్తాయి.విశిష్టమైన కవితా సంపదతో పాటు, ఆయన అనేక ముఖ్య రచనలు చేస్తూ తెలుగు సాహిత్యాన్ని దృఢ పరిచారు. ‘సౌందర్య లహరి’ అనే అనుసృజనాత్మక కావ్యం ద్వారా శంకరాచార్యుల తాత్వికతను తానెరగిన మానసిక ధోరణితో సమన్వయం చేస్తూ మాతృ దేవత భావాన్ని మేల్కొలిపారు. ‘విషాద గానం’ ఆయన మానవతా విలాపానికి అక్షర రూపం.



‘నయనానందం’ అనే పద్య సంపుటి, ‘కొండవీటి చాటువులు’ వంటి హాస్య వ్యంగ్య పద్యాలు నాయిని రచనా వైవిధ్యానికి ప్రతీకలుగా నిలిచాయి.సాహిత్య రచనలతో పాటు, నాయిని స్వాతంత్ర్య ఉద్యమానికి తనదైన పాత్ర పోషించారు. తెలంగాణ సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన, స్వేచ్ఛా భావాన్ని సాహిత్యం లోనూ బలంగా వ్యక్తీకరించారు. పదవీ విరమణ అనంతరం హైదరాబాద్‌కు చేరి, ఆకాశవాణిలో రచయితగా అనేక నాటికలు, ప్రబంధా లు, గ్రామీణ కళా పథాలపై వ్యాసాలు రాశారు. ఆయన వాక్యాలు గ్రామ జీవితాన్ని సజీవంగా చిత్రీకరించాయి. పత్రికల్లో “భాగ్యనగర కోకిల” అనే శీర్షికతో వెలువడిన 25 ఖండికలు ఆయన హాస్య చాతుర్యాన్ని, విమర్శక దృష్టిని, నగర జీవితం పట్ల ఉన్న భావదోష నివారణ ప్రయత్నాన్ని ప్రతిబింబించాయి. అభ్యుదయ భావాలతో కూడిన వ్యాఖ్యలు, ప్రజాస్వామ్యంపై ఉన్న నమ్మకాన్ని చాటి చెప్పే రచనలు నాయినిని ఓ భావవేత్తగా నిలబెట్టాయి. నాయని సుబ్బారావు రచనల ప్రభావం కేవలం ఆయన కాలానికి మాత్రమే పరిమితమై ఉండలేదు. ఆవిధంగా ఆయన కలం ఒక తరం భావ జాలాన్ని నిర్మించింది. ఆయన రచనలు పాఠకుడి అంతఃకరణాన్ని చలించగల శక్తిని కలిగి ఉండటమే కాక, సమకాలీన సంఘటనలకు స్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉండేవి. 1930- 1970ల మధ్య తెలుగు సాహిత్యంలో భావ కవిత్వానికి, వ్యక్తిగత అనుభూతులకూ, సామాజిక బాధ్యతకూ మధ్య ఉన్న గల తూలిక బరువును సమతుల్యంగా మోయగల రచయితలలో నాయిని ముందువరసలో నిలిచారు. తన రచనల ద్వారా ఆయన భావ ప్రకటనకు మాత్రమే కాదు, భావ ప్రభావానికి కూడా మార్గదర్శిగా నిలిచారు. ఆయన వాక్యాల్లో కనిపించే భావ గంభీరత పాఠకుని మనసును వెంటాడుతుంది. ఆయన పదబంధాలు అనుకరణకు కాకుండా, అన్వేషణకు ప్రేరణలుగా మారతాయి. సాహిత్యంలో వినోదం, వివేకం, విలాపం, వేదన అన్నీ ఆయన కలంలో మౌన రాగాలవలె ఉంటాయి. తాను జీవించిన కాలంలో రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాల్లో నాయిని అభిప్రాయాలు విలువైనవి. ప్రత్యేకించి విద్యా. వ్యవస్థపై, ఉపాధ్యాయుల బాధ్యతలపై ఆయన అభిప్రాయాలు ఎంతో ప్రాసంగికంగా నిలిచాయి. “విద్యకు వికాసం ఉండాలి, శిష్యుని హృదయంలో సద్బుద్ధి పూతల్ని నాటే గురువు కావాలి” అన్నది ఆయన నమ్మకం. విద్యార్థుల్లో క్రమశిక్షణ, చింతనశక్తి, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి అనన్యం. ఆయన కాలంలో అభివృద్ధి చెందిన హైబ్రిడ్ సాహిత్య ప్రక్రియల మధ్య నాయిని రచనలు తమ స్థిరత్వాన్ని, విలువను నిలబెట్టు కున్నాయి. భావకవిత్వం లోనూ, తాత్విక ప్రసంగాల్లోనూ, హాస్య రచనలూ కూడా ఒకే వ్యక్తిత్వాన్ని పాఠకుడికి గుర్తు చేస్తాయి. ఇదే నాయిని రచనా శైలికి ముఖ్యమైన లక్షణం - భావాల ఏకత్వం, భావోద్వేగాల సమన్వయం. నాయిని హాస్యవ్యంగ్య రచనల విషయం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. ‘కొండవీటి చాటువులు’ వంటి సంకలనాలలో ఆయన చూపిన సామాజిక పరిష్కార దృష్టి, సామాన్యుని భావాలను హాస్యంతో వ్యక్తీకరించగల సామర్థ్యం ఒక విలక్షణత. ఆయన చాటువుల్లో పదాల సరస్యం, సందర్భానికి తగ్గ వాడకం, వ్యంగ్య ఛాయలు నాటకీయంగా పలికేలా ఉంటాయి. ఈ శైలిని ఆయన వ్యక్తిత్వ శైలిగా మార్చుకున్నారు. అంతేగాక, తెలుగు సాహిత్యంలో తాత్వికత, ఆధ్యాత్మికతను కలగలిపే ప్రయత్నంలోనూ ఆయన ముందుండేవారు. ‘సౌందర్యలహరి’ అనుసృజనలో ఆయన వ్యక్తీకరించిన దేవీభక్తి, రూపసౌందర్యాల చిత్తరేఖలు కేవలం పౌరాణిక గాథలు కాకుండా, అహంకార-అభిమానం మధ్య భక్తిని ప్రతిబింబించే మానసిక ప్రయాణంగా నిలిచింది. తెలుగు భాషాభిమానులూ, సాహితీ విద్యార్థులూ నాయిని రచనలు చదవాలి అనే ఆవశ్యకత ఇప్పటికీ ఉంది. ఆయన రచనలలో ఆవేశం లేదు, విశ్లేషణ ఉందిబీ అలంకారాలు ఎక్కువ కావు, అర్థ గంభీరత అధికంగా ఉంటుందిబీ వ్యక్తిగతత ఉంది కానీ ఆత్మ నిమగ్నత కాదు -ఇవే ఆయన రచనా ధర్మాన్ని ప్రత్యేకంగా నిలబెట్టే లక్షణాలు. ఆయనకు లభించిన “కళాప్రపూర్ణ” బిరుదు, సాహిత్య అకాడమీ గుర్తింపులు, పాఠకుల ప్రశంసలు - ఇవన్నీ నాయిని సాహిత్య సేవకు అద్దం పడతాయి. కానీ అవి ఆయనను నిర్వచించలేవు. ఎందుకంటే ఆయన రచనలు కాలానికి అతీతంగా, భావనకు సమీపంగా ఉన్న మానవీయ అనుభవాల వెల్లవగా నిలుస్తాయి. ఈ తరానికి సాహిత్యాన్ని జీవన శైలిగా అనుసరించే తరం కావాలంటే, నాయిని సుబ్బారావు రచనలు ఒక దిక్సూచి. ఆయన పదాలు - భావనల అక్షర రూపం. ఆయన జీవిత తాత్విక దృక్పథం - మనల్ని ఆలోచింపజేసే మార్గదర్శకం. ఆయన రచనలు - భావాన్ని బలంగా చాటే ఉదాత్త కళారూపం. కుటుంబంగా కూడా నాయిని వారసత్వాన్ని కొనసాగించారు. ఆయన కుమార్తె నాయిని కృష్ణకుమారి ప్రముఖ కవయిత్రిగా, విమర్శకురాలిగా, అనేక అవార్డులు అందుకున్న సాహితీ శక్తిగా వెలుగొందారు. నాయిని సుబ్బారావు 1978 జూలై 8న ఈ లోకాన్ని వీడి అనంతత్వం లోకి ప్రవేశించినా, ఆయన రచనలు తెలుగు పాఠకుల మదిలో చిరకాలం నిలిచి ఉంటాయి.

# బెల్లంపల్లి 13వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ







**ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్**

**బెల్లంపల్లి,జులై07(సూర్యరేఖ)** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ తెలిపారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గంగారాంనగర్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,మరో విడతలో ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,ఎంఎ సలీం రహమతుల్లా రసూల్ తాజ్, ఇబ్రహీం యాకూబ్ దుర్గం నాగేష్ శేఖర్,అమ్ముల శ్రీనివాస్,బడి కళ్ళ కిరణ్ బస్తి మహిళలు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.52 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 07(సూర్యరేఖ)**నాచారం డివిజన్ లోని శ్రీ రాఘవేంద్రనగర్ నాలుగు వీధులు,రాజీవ్ నగర్లలో రూ.52 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను సోమవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు. శ్రీరాఘవేంద్రనగర్లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడ తొందరలో నే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కాలనీవాసులకు హామీ ఇచ్చారు. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్లకు స్థానిక బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ సిరాజ్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శ్రీరాఘవేంద్రనగర్ కాలనీవాసులు,రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 31 ఉప్పల్ లో మహంకాళి బోనాలు





- దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు
- ఆలయ కమిటీ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈఓ వీరేశం

**ఉప్పల్,జులై07(సూర్య రేఖ):**ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్లుగా తెలిపారు. బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. సమావేశంలో ఈవో వీరేశం కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్ గుమిడెల్లి కృష్ణ,అలుగుళ్ల అనిల్ కుమార్ మేనంపల్లి ఆండాళ్లు,దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ,బికుమళ్ల అంజయ్య గుప్తా చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్,గుమిడేలి రాజు,వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ-2025 పోటీలో ప్రతిభ చాటిన హబ్సిగూడ విద్యార్థులు



**ఉప్పల్,జూలై07(సూర్యరేఖ)** శంషాబాద్ లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ ప్రాంతీయ స్థాయి సిప్ అబాకస్ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని హబ్సిగూడ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కవిత గంప తెలిపారు. తమ విద్యార్థులు ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ 66 ఇన్స్టిట్యూట్లు పాల్గొనగా హబ్సిగూడ విద్యార్థులు సెకండ్ రన్నరప్ గా నిలిచారు. 3100 మంది విద్యార్థులు పాల్గొనగా హబ్సిగూడ నుండి 100 మంది పాల్గొని వివిధ విభాగాల్లో 76 మంది రన్నర్-అప్,బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను సాధించారు. నేతి విద్యార్థులకు మార్కులు ఒక్కటే లక్ష్యం కాదు. బుద్ధి వికసత,ఏకాగ్రత,పరిస్థితులకు అనుగణంగా సమస్యను తక్షణమే పరిష్కరించే సమర్ధత నేటి తరం పిల్లలకు ఎంతో అవసరమన్నారు. అలాంటి వారే రాబోయే రోజుల్లో ప్రత్యేకమైన గుర్తింపు కలిగి సమాజానిక ఆదర్శంగా నిలుస్తారు. అంతరిక్షానికి అనుసంధానం అవుతున్న ఈ ప్రస్తుతము కంప్యూటర్ యుగంలో మీ బాలల బంగారు భవిష్యత్తుకు అబాకస్ శిక్షణ ఒక గీటురాయి లాంటిదని నిర్వాహులు తెలిపారు. బోధనా సిబ్బందికి నిర్వాహకులు కవిత,సురేష్,లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# ఉప్పల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలి





**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్,నాయకులు**

**ఉప్పల్,జులై07(సూర్య రేఖ):** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ఉప్పల్ డీసీ ఆంజనేయులును కలిసి డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ..డివిజన్ లోని ఉప్పల్ హిల్స్ ప్రధాన రహదారిలో గత మూడు నెలల కింద పడిన పెద్ద గుంతను పూడ్చకుండా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని,ఇప్పటికే మూడు నాలుగు సార్లు లారీ కార్లు ద్విచక్రవాహనాలు పడిపోతున్నాయని కమిషనర్ కు ఫణీంద్ర వివరించారు. స్కూల్ పిల్లల వాహనాలు పాదచారులు కుడా ఇబందిపడ్తున్నారని కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చారని,శానిటేషన్ సిబ్బంది కూడా 20 రోజులకోసారి మాత్రమే వస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు సమస్యలు విన్నవెంటనే డీసీ,సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్,కోశాధికారి దువ్వాల రమేష్,కార్యదర్శి స్వామిగౌడ్,సీనియర్ నాయకులు నగేశ్ గౌడ్,శ్రీధర్ గుప్తా,పకీర్ నర్సిరెడ్డి,ఈగ లక్ష్మణ్ రామయ్య శివ వెంకట్ జయరాం,నవీన్, వినయ్,అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్



**ఉప్పల్,జులై07(సూర్య రేఖ):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలపై సభ్యులు మాట్లాడుతూ. తమ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ కొత్త లైన్ వేయాలని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్,సామల నాగరాజు పిట్ల శ్రీనివాస్,పేరం సుదర్శన్ శివకుమార్ పేరం దేవేందర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహం ముందు గల ఎమ్మార్పీఎస్ జెండాను సీనియర్ నాయకులు నల్లాల చలపతి ఆవిష్కరించారు. మాదిగల జాతిపిత ఎస్సీ వర్గీకరణ సాధకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాట్లాడుతూ. సమాజంలో ఉన్న అనేక అసమానతలను రూపుమాపడానికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిందన్నారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని,ఆ పోరాటాల ఫలితమే నేడు సమాజంలో మాదిగ జాతికి గౌరవం దక్కిందని,మాదిగల ఆకాంక్ష నెరవేర్చిన మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటామని తెలిపారు.సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం,వితంతు,వికలాంగుల




పెన్షన్లను పెంపుదల కోసం,రేషన్ కోట పెంపుదల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి,కృష్ణ మాదిగకి దక్కుతుందన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించేవరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయని,కానీ ఎమ్మార్పీఎస్ మాత్రం సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిలుముల రాజు,కంబాల రాజానర్సు,వాసాల శంకర్,దాసరి రాజనర్సు,సంగి సంతోష్,ఉప్పులేటి నరేష్,ఆసం కొమురయ్య నందిపాట రవి,విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రాం శ్రీనివాస్,ఆసంపల్లి మల్లేష్,రత్నం మొగిలి కలువల శ్రీనివాస్ మల్లేష్ కొమురయ్య వేల్పుల రవి,కాంపెల్లి కుమార్,కాంపెల్లి రవి మొగిలి సది,ఎర్ర ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ లపై ఆందోళన ...

**శీలం సుభాష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్...**



**రామాయంపేట,జూలై07(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని మల్లికార్జున పెద్దమ్మ దేవాలయాలతో పాటు బీడీ కార్మికులకు అమ్మిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం ముదిరాజ్ సంఘం బీడీ కార్మికులు కదం తొక్కారు.సోమవారం దుర్గమ్మ గుడి నుండి పెద్ద ఎత్తున వందలాదిమంది బైక్ ర్యాలీ చేపట్టారు.శీలం సుభాష్ రెడ్డి దేవాలయాలకు సంబంధించిన భూమిని చూపించి మున్సిపల్ కార్యాలయంలో పొందిన అక్రమ అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు.అక్కడినుండి తహశీల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నాకు దిగారు.శీలం సుభాష్ రెడ్డి అనే వ్యక్తి 1597 సర్వే నెంబర్లలో అమ్మిన భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని బీడీ కార్మికులు ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షలది రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వం అందజేసిన పట్టా భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం పోలీస్ స్టేషన్లో సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై బాలరాజుకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన గౌరీ మానస



**నిజాంపేట,జులై07(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని కల్వ కుంట గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని జి.మానస బాసరలో త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి దేవి అభినందించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని త్రిబుల్ ఐటీకి సెలెక్ట్ కావడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రవీందర్ ప్రవీణ్ కుమార్ నర్సింలు ఐలయ్య సునీత రమేష్ మురళి శ్రీనివాస్ రమేష్ వినోద్,శ్రీనివాస్ అభినందించారు.

## టాస్క్ ఫోర్స్ జిల్లా అటవీ శాఖ రేంజ్ అధికారిగా కారం శ్రీనివాస్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జూలై07(సూర్య రేఖ):** మంచిర్యాల జిల్లా అటవీశాఖ టాస్క్ ఫోర్స్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కారం శ్రీనివాస్ జన్నారం డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ కార్యాలయంలో ఇన్చార్జి అటవీ క్షేత్ర అధికారిగా బాధ్యతలు చేపట్టి నేటితో 8 నెలలు ఇన్ని రోజుల తర్వాత పూర్తిస్థాయి రేంజ్ అధికారి శ్రీధర్ చారి రావడంతో గతంలో ఇక్కడ ఇన్చార్జిగా పనిచేసిన కారం శ్రీనివాస్ మళ్ళీ జిల్లా టాస్కోఫోర్స్ అటవీ క్షేత్ర అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ఇతను ఇంధన్ పల్లి రేంజ్ లో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అక్రమ కలప రవాణా,ఇసుక రవాణా తడకల రవాణా,అటవీ జంతువుల వేట పూర్తిస్థాయిలో అడ్డుకోగలిగారు. ఇతను వచ్చినప్పటినుండి పూర్తి స్థాయిలో ఆక్రమ సిమెంట్ ఇటుక బట్టిలు మూసి వేయబడ్డాయి.అక్రమ కలప రవాణా,తడకల రవాణా,అడవి జంతువుల వేటగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతుండేవి.అక్రమార్కులు ఎంతటి వారైనా రాజకీయ నాయకులైన వారిని వదిలి పెట్టకుండా చట్టరీత్యాచర్యలు తీసుకుంటూ ఏ రేంజ్ అధికారి చేయని రీతిలో కఠినంగా వ్యవహరించి అక్రమాలను అడ్డుకుంటూ ఆక్రమాలు చేస్తూ పట్టుబడ్డటువంటి వాహనాల ద్వారా దాదాపుగా ప్రభుత్వానికి రూ.12 లక్షల రూపాయల ఆదాయాన్ని చేకూర్చినట్లు తెలుస్తుంది.కొంతమంది గల్లీ లీడర్లకు,అక్రమార్కులకు సహాయపడేటటువంటి కొంతమంది పత్రిక విలేకరులకు సైతం భయ పడకుండా కఠినంగా,నిజాయితీగా,నిర్భయంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించిన కారం శ్రీనివాస్ కు ఉన్నతాధికారులు గుర్తించి జన్నారం డివిజన్లోని అక్రమార్కుల అక్రమాలను అడ్డుకోవడానికి టాస్క్ ఫోర్స్ రేంజ్ జిల్లా అధికారిగా జన్నారంలోనే బాధ్యతలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. కారం శ్రీనివాస్ బదిలీ విషయాన్ని తెలుసుకున్న ఆక్రమార్కులు కొంత మంది సంతోషంగా భుజాలు తడుముకుంటుండగా ఇక్కడే టాస్క్ ఫోర్స్ అధికారిగా బాధ్యతలు అప్పజెప్పి నందుకు అధికారుల నిర్ణయం అక్రమార్కులకు చెంపపెట్టుగా మిగిలింది అని అటవీ ప్రేమికులు తెలిపారు.

## కనీస అర్హత కూడా లేని టీచర్లతో విద్య బోధన

### షిఫ్టింగ్ పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### విద్యార్థుల తల్లిదండ్రులు

**నాంపల్లి,జూలై07(సూర్యరేఖ)** షిఫ్టింగ్ పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారులను కోరుతున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ. స్థానిక అసిఫ్ నగర్,గోల్కొండ మండల కేంద్రాలల్లో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని వారి ఇష్టారాజ్యాంగా నిబంధనలను తుంగలో తొక్కి మరి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారని,వారు పాఠశాలలను ఉన్న చోటు నుండి మరొక చోటుకి మార్చుకుంటున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం ఒక్క చోటున పర్మిషన్ ఇస్తే,వారు మరొకచోటుకు మార్చుకుంటున్నారని,పర్మిషన్ ఒక్కదగ్గర విద్యార్థుల అడ్మిషన్స్ మరొక దగ్గర వారి వ్యక్తిగతంగానే ఎక్కడ పడితే అక్కడికి మార్చి మార్చి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విద్యాసంస్థలకు విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం,కనీస అవసరాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు సక్రమంగా లేవని,తాగడానికి మినరల్ వాటర్ సదుపాయం లేదు,ఫైర్ సెఫ్టీ అసలే లేవని వారు పేర్కొన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారి వారి విద్యాసంస్థల్లో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ,కనీస అర్హత కూడా లేని టీచర్లతో విద్య బోధన కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని వారన్నారు.కావున అసిఫ్ నగర్,గోల్కొండ మండల కేంద్రాలల్లో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న విద్యాసంస్థల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని,ఈ సందర్భంగా డిఈఓ విజ్ఞప్తి చేయడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి భరోసా కార్యక్రమం

**ప్రతిరోజు ఒక నాయకుడు అందుబాటులో ఉంటారు..**

**గోదా లక్ష్మి కాంత్ యాదవ్.**



**నాంపల్లి,జూలై07(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి భరోసా కార్యక్రమాన్ని ఈ నెల 8 వ తేదీన నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ,శాసనమండలిపక్ష నేత ఏవిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ గోదా లక్ష్మి కాంత్ యాదవ్ తెలిపారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యకర్తల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అందుబాటులో ఉండనున్నారని ఆ పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ గోదా లక్ష్మి కాంత్ యాదవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భముగా లక్ష్మి కాంత్ యాదవ్ మాట్లాడుతూ..నేరుగా ప్రజలు కార్యకర్తలు వచ్చి తమ సమస్యల పరిష్కారం కోసం బిజెపి ప్రజాప్రతినిధులను కలిసి తెలియపరచుకోవచ్చునని తెలిపారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు ఒక నాయకుడు అందుబాటులో ఉంటారని గోదా లక్ష్మి కాంత్ యాదవ్ పేర్కొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి స్వాగతం పలికిన కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు



**కామారెడ్డి,జూలై07(సూర్య రేఖ)** జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభంలో పాల్గొనేందుకు వచ్చిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావ్,పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్,షట్కార్,నారాయణ్ ఖేడ్ శాసనసభ్యులు సంజీవ్ రెడ్డి కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్,మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు,నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందుచేత....



**శివంపేట,జూలై07(సూర్య రేఖ)** శివంపేట్ మండలంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన పడలపల్లి నర్సింలు మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి స్వయంగా వచ్చి బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చి రూ.5 వేలు తన సొంత నిధులనుండి ఇవ్వడం జరిగింది.

# దూప దీప నైవేద్య అర్చక సంఘం



**ఆత్మీయ సమ్మేళనం**

**కామారెడ్డి,జూలై07(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కేంద్రంలో పోతూరి ఆంజనేయ స్వామి దేవాలయం ఎస్ఎస్ నగర్ కామారెడ్డిలో జరిగింది.ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ విజయ రామారావ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కమిషనర్ మాట్లాడుతూ..అర్చకుల సమస్యలు బాగా తెలుసని,ఎందుకంటే తాను బ్రహ్మనున్ని అంటూ,కత్తి సాము లాగా పనిచేయడం మీకు చాలిచాలని జీతం కుటుంబ భారం కొందరితో ఒత్తిడి కానీ ముందుకంటే ఇప్పుడు కొన్ని రాయతీలు కల్పించి ప్రోత్సహం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని జీతం ఎక్కువ అడగడం తప్పు కాదు అని,దానికి దగ్గ పని కూడా చేయాలని,ఎప్పుడు ఎవరితో కంప్లైంట్ రాకుండా చూసుకోవాలన్నారు. అడిగిన ఐడి కాడ్స్ త్వరలోనే ఇస్తామన్నారు. రాష్ట్ర డీడీఎన్ నాయకులు కృష్ణ మాచర్యులు మాట్లాడుతూ. ప్రభుత్వం దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లి అర్చకుల సమస్యలు తెలియ జేస్తూ ఉన్నానన్నారు.డీడీఎన్ రాష్ట్ర వర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణమాచర్యులు వారి పాఠశాల శిష్యులతో పెద్దలను అహ్వానం,జ్యోతి ప్రజ్వల ప్రముఖులకు ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచప్ప మాట్లాడుతూ..అర్చకులకు సమస్య ఏదిఉన్న మీవేంటే ఉన్నానన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..మా దగ్గరకి వచ్చిన ఏ సమస్య అయినా ఇప్పటివరకు మసాయశక్తితో సానుకూలంగా స్పందించి అందరికి అండగా ఉన్నామన్నారు.జిల్లా కార్యదర్శులు కార్యవర్గం మండలాల కార్యవర్గం రెండు జిల్లాల పూజారులు 550 మంది అర్చకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నిజాంపేట,జులై07(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మాట అమర్ ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేశారు.అనంతరం పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ జన్మదినంతో పాటు పార్టీ ఆవిర్భావ సంబరాలు జరుపుకోవడం గర్వకారణంగా ఉందని 31 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎందరో పేద ప్రజలకు దళిత బరువు వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగ అన్నారు.వికలాంగులకు పింఛన్, దళితులకు సంక్షేమ పథకాలు అదే విధంగా ఆయన చేసిన పోరాటాలు ఏబిసిడి వర్గీకరణకు నాంది పలికిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,కొమ్మాట రామస్వామి కొమ్మాట జితేందర్,దొమ్మాట నర్సింలు,జాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డు,బెల్ట్ పంపిణీ






**నిజాంపేట,జులై07(సూర్యరేఖ)**నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో సోమవారం బీజేవైఎం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు గు ర్రం ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభు త్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఐడి కార్డు,బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ. పాఠశాల విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తానని విద్యార్థులకి ఎలాంటి సహాయం కావాలన్న ముందుంటానని తెలిపారు. విద్యార్థులు మంచి చదువులు చదివి గ్రామానికి పేరు తేవాలని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. విద్యార్థి సమస్యలకోసం ఉద్యమాలే కాకుండా సహాయ కార్యక్రమాలు కూడా చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువు అందించాలని గ్రామంలో ని యువత కూడా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నిజాంపేట మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీ మహంకాళి నరేష్,బూత్ అధ్యక్షులు మహేష్,బీజేవైఎం నాయకుడు అనిల్ నక్క స్వామి లింగం యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రరాజ్యంలో జాత్యాహంకారం

**హైదరాబాద్ :** వలస దారులకు ప్రపంచ కేంద్రంగా ఉన్న .. అమెరికాలో కూడా అక్కడి జాత్యాహంకారం పెరిగిపోతోంది. తాజాగా ఓ నిజామాబాద్ యువకుడికి ఎదురైన పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ మారింది. ఓ అమెరికన్.. యూ ట్యూబ్ కోసం వీడియో తీసుకుంటూ ఓ దుకాణం దగ్గర తనకు కనిపించిన యువకుడ్ని దబాయించాడు. అమెరికాకు ఎందుకొచ్చావ్.. తిరిగి నీ ఇండియాకు వెళ్లిపో అని మండిపడ్డాడు. మా అమెరికాలో మీ భారతీయులు ఎక్కువ మంది ఉన్నారు..ఎక్కడ చూసినా కనిపిస్తున్నారని అన్నాడు. మీరు ఇక్కడ ఉండటం నాకు నచ్చట్లేదు, తిరిగి వెళ్లిపోండి..మా దేశస్థులు బ్రౌన్ పీపుల్ని భరించలేకపోతున్నామని వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియోను ఆ అమెరికన్ వీడియోలో పెట్టుకున్నాడు. ఆ వీడియో క్లిప్ వైరల్ గామారింది. కొంత మంది ఈ వీడియోకు తెలంగాణలో పరిస్థితుల్ని ముడిపెట్టి విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేస్తున్న వ్యాఖ్యలను చతూపించి.. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాలోనూ ఏర్పడుతున్నాయని అంటున్నారు. అమెరికాలో పెద్ద ఎత్తున భారతీయులు నివాసం ఉంటున్నారు. అమెరికాలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య దాదాపు 12.3 లక్షలు గా ఉందని యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా స్టాటిస్టికల్ అట్లాస్ రిపోర్ట్ రికార్డుల ప్రకారం చెబుతున్నారు. ఈ సంఖ్య 2016లో 3.2 లక్షల నుండి నాలుగు రెట్లు పెరిగింది, ఇది తెలుగును అమెరికాలో 11వ అత్యంత మాట్లాడే విదేశీ భాషగా, భారతీయ భాషలలో హిందీ, గుజరాతీ తర్వాత మూడవ స్థానంలో నిలిపింది. వీరంతా అక్కడ స్థిరపడిన వారే.. చదు?కోవడానికి ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున వెళ్తున్నారు.

## నల్లంపల్లిలో ఘనంగా పీర్ల పండుగ







**అందోల్,జులై07(సూర్య రేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లపల్లి గ్రామంలో పీర్ల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ కలసి మెలసి దూల మజ్జు ఆడుతూ పీర్ల సవారులను పురవీధుల గుండా ఊరేగింపుగా మొక్కుకున్నవారు కందుర్లు అలాగే ఒడిబియ్యం దట్టిలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. అలాగే మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంయస్ చైర్మన్ మాజీ జడ్పీటీసీ,కాంగ్రెస్ నాయకుడు సిద్దన్న పటేల్ పీర్లకు దట్టిలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.అలాగే వారు మాట్లాడుతూ..గ్రామ ప్రజలందరూ అన్నదమ్ముల వలే కలిసిమెలిసి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు.గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పెద్దలు యువకులు సోదర సోదరీమణులు భారీగా పాల్గొని ఘనంగా పండగ నిర్వహించుకొని ఇలాగే ప్రతి సంవత్సరం అన్నదమ్ముల వలే కలిసిమెలిసి పండుగను గ్రామపెద్దలు ప్రజలందరూ యువకులు సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు యువకులు సోదరా సోదరిమణులు భారీగా పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం..




**రామయంపేట,జూలై07(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదినం,ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు గడుస్తుందని,ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన ఉద్యమం భారతదేశ నలుమూలన వ్యాపించడం జరిగిందన్నారు.మాదిగలు మాదిగల ఉపకులాలను ప్రభుత్వాలు గుర్తించి సామాజిక సర్వే చేపించి వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదే అని నిర్ణయించి ఎస్సీ వర్గీకరణ ఏబిసిలుగా విభజించి వర్గీకరణ బిల్లు పెట్టడం జరిగిందన్నారు.మందకృష్ణ మాదిగ జన్మదినాలు 60 సంవత్సరాలు వసంతాలు పూర్తి చేసుకున్న అయనకు కూడా మంచి ఆరోగ్యం ఆయుష్షు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజు మాదిగ,లద్ద నర్సింలు మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు మల్యాల కిషన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండమీది సాల్మన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర నరేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల అశోక్ మాదిగ,అధికార ప్రతినిధి బోర్ర శేఖర్,బోర్ర సురేష్,బోర్ర అనిల్,బోర్ర పవన్,శరత్,బోర్ర పవన్,బైరపాక మహేష్,దాసు,మాజీ వార్డు సభ్యులు సంఘ సేవకులు చంద్ర,ప్రతాప్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మనోవేదనకు గుర్రై ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** మనోవేదనకు గుర్రై జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన కటకం శ్రీనివాస్ (45) ఇంట్లో ఎవరు లేని సమయంలో గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.మృతుడు గతంలో లారీ డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని,15 సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,పని చేసేందుకు ఆరోగ్యం సహకరించక,శారీరకంగా ఏ పనీ చేయలేని పరిస్థితిలో ఉండటంతో తీవ్ర మనోవేదనకు గుర్రై మద్యానికి బానిసయ్యాడని,ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని,మృతుని భార్య కటకం రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ లపై ఆందోళన





**శీలం సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్...**

**రామాయంపేట,జూలై07(సూర్య రేఖ)**రామాయంపేట పట్టణంలోని మల్లికార్జున పెద్దమ్మ దేవాలయాలతో పాటు బీడీ కార్మికులకు అమ్మిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం ముదిరాజ్ సంఘం బీడీ కార్మికులు కదం తొక్కారు.సోమవారం దుర్గమ్మ గుడి నుండి పెద్ద ఎత్తున వందలాది మంది బైక్ ర్యాలీ చేపట్టారు. శీలం సుభాష్ రెడ్డి దేవాలయాలకు సంబంధించిన భూమిని చూపించి మున్సిపల్ కార్యాలయంలో పొందిన అక్రమ అనుమతులను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు.అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నాకు దిగారు.శీలం సుభాష్ రెడ్డి అనే వ్యక్తి 1597 సర్వే నెంబర్లలో అమ్మిన భూములకు తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని బీడీ కార్మికులు ప్రభుత్వం నుండి పట్టాలు పొందిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షలది రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వం అందజేసిన పట్టా భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సుభాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై బాలరాజుకు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 108 సూర్య నమస్కారాల శతదినోత్సవ వేడుక

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**
**యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్**



**మందమర్రి,జూలై07(సూర్య రేఖ)** 108 రోజుల పాటు 108 సూర్య నమస్కారాలు చేస్తానని మద్ది శంకర్ అంకుటిత దీక్ష భూని సోమవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకుని లక్ష్యానికి కూత వేటు దూరానికి చేరుకుని శతదినోత్సవ వేడుక సందర్భంగా యోగా శిక్షకులు మద్ది శంకర్ ను అభినందిస్తూ యోగా గురువులు కొంపల్లి రమేష్ ఆర్కేపికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ ముషీని వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యోగ మాస్టర్ కొంపెల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ ముషీని వెంకటేశ్వర్లు స్ఫూర్తితో బిఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్ యోగా శిక్షణ పొందుతూ రోజు వారి సాధనలో భాగంగా సింగరేణి పాఠశాల మైదానంలో ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు 108 రోజులు చేస్తానని సంకల్పించి సోమవారం నాటికి వంద రోజులకు చేరడం శుభ పరిణామం అని మద్ది శంకర్ ను అభినందించారు.వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించాలని అన్నారు.ప్రస్తుత యాంత్రిక జీవనంలో మానవులు ఎదుర్కొంటున్న తీవ్ర ఒత్తిడిని అధిగమించేందుకు యోగ దివ్య ఔషధమని,ప్రతి ఒక్కరు యోగాను సాధన చేసి ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని కోరారు.యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని,ఒత్తిడిని జయించవచ్చని ఒత్తిడిని జయిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని అన్నారు. యోగాలో బాగంగా సూర్య నమస్కారాలు,ఇతర యోగా ఆసనాలను ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..మన ఆరోగ్యం-మనచేతిలో వుంది అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని,యోగ పట్ల ఆసక్తి ఉన్నవారికి సూర్య నమస్కరలు నేర్పిస్తున్నానని,నేటికి 100 రోజులు పూర్తయిన సందర్భంగా తమ వల్ల ఒకరయినా ఆరోగ్యంగా ఉంటే చాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 108 సూర్య నమస్కారాలు వందరోజులు పూర్తిచేసిన మద్ది శంకర్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,రమేష్,ఓం ప్రకాష్,పోలు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ చిరస్మయుడు





**ఆయన భావాలే దేశానికి రక్ష**
**జాతీయ భావాలను విస్తరించిన ఘనుడు**
**భారతానికి అతని మార్గమే అవసరం**

**రామాయంపేట,జూలై07(సూర్య రేఖ)** శ్యాం ప్రసాద్ చటర్జీ భారతదేశానికి జాతీయ భావాలతో పాటు రాజకీయ సమీకరణ సిద్ధాంతకర్త అని జూనియర్ కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మల్లేశం అన్నారు.పట్టణంలోని జూనియర్ కాలేజ్ విద్యార్థు లకు శ్యాంప్రసాద్ చటర్జీ జన్మదిన సందర్భంగా సిద్దిపేట వారి మై భారత్ యువ భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నేటి భారతదేశానికి ఆయన అందించిన భావాల సమీకరణ స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు.అన్ని రకాలుగా దేశాన్ని రక్షణ స్వయం సమృద్ధి జాతీయ భావాలతో మేలుకొన్న జాతీయ సిద్ధాంతం ఏర్పాటుకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ చటర్జీ అని అన్నారు.ఈ సందర్భంగా ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమోటోలు బహుమతులు



అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రాములు,యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం అవసరం..

**మిత్రకృష్ణ**



**నాంపల్లి,జూలై07 (సూర్యరేఖ)**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి దళారీ వ్యవస్థ లేకుండా అదే విధంగా పని చేయాలని ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్ర కృష్ణ) తెలిపారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ. దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అదే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్లులాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మిత్రకృష్ణ అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ,సన్న వడ్లకు రూ.500 బోనస్,రైతు భరోసావంటివి ఇస్తుంది,కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.వడ్ల తరుగు లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని డివిజన్లో, గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని మిత్రకృష్ణ పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని,ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని నాయకుల గెలుపు కోసం నా సాయశక్తుల కృషి చేస్తానని మిత్రకృష్ణ భరోసా ఇచ్చారు.

# వరిపంట సస్యరక్షణలో కాలిబాటలు ప్రధానం

**ఏవో కిరణ్మయి**



**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** వరి పంట సస్యరక్షణలో కాలి బాటలు ప్రధానమని,కాలి బాటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మొక్కలకు గాలి వెలుతురు బాగా అంది తెగులను నివారించేందుకు అవకాశం ఉంటుందని ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పుతో కాలి బాటలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి రైతులకు సూచించారు.సోమవారం మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ శివారులోని పొలంలో నాట్లు వేస్తున్న మహిళ కూలీలకు వరి పొలంలో కాలి బాటల ఏర్పాటు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో కిరణ్మయి మాట్లాడుతూ..వరిలో నాట్లు వేసే సమయంలో తూర్పు నుండి పడమర దిశలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల ఎడమతో పొలంలో కాలిబాటలు సమానంగా ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా పైరుకు గాలి వెలుతురు బాగా సోకి పంట ఎదుగుతుందని,అంతే కాకుండా పంటలో దోమపోటు ఉధృతిని తగ్గించుకోవచ్చని,ఎరువులు,పురుగు మందుల పిచికారికి సౌకర్యవంతంగా ఉండి పైరుని పరిశీలించేందుకు అనుకూలంగా ఉంటాయన్నారు.నారు కొనలను తుంచి నాటు వేయడం ద్వారా కాండం తొలుచు పురుగు ఉదృతిని తగ్గించుకోవచ్చున్నారు.10 నుంచి 15 సెంటీమీటర్ల ఎడమతో ఒక దుబ్బుకు మూడు నాలుగు కర్రలతో నాటు వేయాలని తద్వారా ఎక్కువగా పిలకలు వచ్చి అధిక దిగుబడులు పొందవచ్చున్నారు.ఎక్కువ నారు వినియోగించడం ద్వారా పంట ఎదుగుదల తగ్గి ఎక్కువ పిలకలు రాక దిగుబడులలో తగ్గుదల కనిపిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,సైండ్ల కనకరాజు,రైతు బిక్షపతి,వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది





**రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**కామారెడ్డి,జూలై07(సూర్యరేఖ)** జుక్కల్ నియోజక వర్గం మద్దెలచెరువు-పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద రూ. 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. బిచ్కుంద నుంచి డోంగ్లీ వరకు రూ. 13.20 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై కలెక్టర్,పలు ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ లైన్ సమస్యలు సాగు నీటి ప్రాజెక్టులు,వైద్య ఆరోగ్య సేవలు వ్యవసాయం ఇందిరమ్మ ఇండ్ల పురోగతి మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా,అటవీ భూముల ఆక్రమణల మహిళా సంఘాలకు రుణాలు వంటి పలు అంశాలను మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అదనపు సబ్ స్టేషన్ లు నిర్మించాలని,వీటి నిర్మాణానికి అనువైన భూములను ఎంపిక చేసి ప్రతిపాదనలు సమర్పించాలని,డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ కాల్వ నిర్మాణ పనులు అవసరమైన భూ సేకరణ పనుల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సంగమేశ్వర,బసవేశ్వర ఎత్తిపోతల పథకాలపై నివేదిక అందించాలని అన్నారు. పెండింగ్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అవసరమైన ప్రతిపాదనలు జూలై 9 నాటికి అందిస్తే తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని,కావున ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర డ్రామా సెంటర్ అవసరం ఉందని,హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సన్నరకం ధాన్యం కూరగాయలు ఆయిల్ ఫాం వంటి లాభసాటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని,వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని,భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు. డి.ఎం.ఎఫ్.టీ నిధులను ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలకు కొనుగోలు,పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పనకు వినియోగించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన అదనపు పైప్ లైన్,బోర్ వెల్స్ పనులకు సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు దశల వారిగా అర్హులందరికీ అందుతాయని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. రూ. 5 లక్షల రూపాయల 4 దశలలో లబ్ధిదారుల ఖాతాలలో గ్రీన్ ఛానల్ ద్వారా జమ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లక్షల మేరకు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించవద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో పాత రోడ్డు మరమ్మత్తు,పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ..మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సమర్పిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ పెట్రోల్ బంక్ రైస్ మిల్ వంటి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి,జాయింట్ కలెక్టర్ విక్టర్ జిల్లా అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్,నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు,ఎంపీ సురేష్ కుమార్,జుక్కల్ శాసన సభ్యులు లక్ష్మీ కాంత రావు,ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# తిరుగులేని నేతగా ఎమ్మెల్యే రోహిత్ రావు





తనదైన శైలిలో అభివృద్ధి పనులు...
పార్టీలకు అతీతంగా కలిపి పోతున్న వైనం...
అభివృద్ధి ధ్యేయంగా పర్యటనలు...
తుతూ మంత్రంగా కాకుండా
అభివృద్ధి పనులు ఉంటేనే పర్యటనలు...

**రామాయంపేట,జూలై07(సూర్య రేఖ)** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ తనదైన శైలిలో అభివృద్ధి పనులు చేస్తూ మెదక్ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా గుర్తింపు పొందుతున్నారు. నియోజకవర్గంలో ఏ మండలంలో చూసిన పర్యటనలు చేస్తున్న కేవలం అభివృద్ధి పనుల కోసమే రావడం జరుగుతుంది. తూతూ మంత్రంగా కాకుండా అభివృద్ధి పనులతో పాటు పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలకు హాజరు కావడం జరుగుతుంది. గతంలో ఎన్నడు లేనివిధంగా మెదక్,హవేలి ఘనపూర్,చిన్న శంకరంపేట,రాయంపేట, నిజాంపేట మండలాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పనులు సైతం ప్రారంభించేలా తనదైన శైలిలో కృషి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరగడం పట్ల ప్రతిపక్షాలు సైతం ఏమి మాట్లాడే స్థితిలో ఉన్నాయి.

**మొదటినుంచి దూకుడు శైలిలో అభివృద్ధి...**

ఎమ్మెల్యే రోహిత్ రావు మొదటి నుంచి అభివృద్ధి విషయంలో కరాకండిగా వ్యవహరించడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు తాను కూడా చెప్పడం కాదు చేతల్లో చూపిస్తామని మొదటి నుండి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. అదే తరహాలో అభివృద్ధి పనుల సైతం చకచకాగా చేయడం జరుగుతుంది. మెదక్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పనులు కూడా వేగవంతంగా జరగడంలో తనదైన పాత్ర పోషించడం జరుగుతుంది. ఇందులో ఏలాంటి సందేహం లేదు. ప్రజల నుండి కూడా యువ ఎమ్మెల్యే రోహిత్ రావు పనితీరు పట్ల అభినందనలు వెల్లువెత్తడం జరుగుతుంది.

**నియోజకవర్గ అభివృద్ధి మా ధ్యేయం. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు.**

మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తోపాటు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుంది. గత ప్రభుత్వాలయంలో నిర్లక్ష్యానికి గురైన కార్యక్రమాలను పునరావృద్ధి చేయడంతో పాటు కొత్త కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం పనులు ప్రారంభించడం జరుగుతుంది. నియోజకవర్గంలో ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు సైతం ప్రభుత్వానికి ఎమ్మెల్యే రోహిత్ రావుకు కృతజ్ఞతలు చెప్పడం జరుగుతుంది. సాధ్యమైనంత వరకు అభివృద్ధి పనులు వేగవంతం చేసి నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రంలో లేని విధంగా ముందంజలో ఉంచడానికి కృషి చేస్తాం.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర అధికారుల బృందం పర్యటించి ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల నాణ్యత,పనుల నిర్వహణపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులపై ఆరా తీశారు. మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట,పులిమడుగు,అందుగుల పేట,సారంగపల్లి,శంకర్ పల్లి,చిర్రకుంట,ఆదిల్ పేట మామిడిగట్టు పొన్నారం వెంకటాపూర్ గ్రామ పంచాయతీలలో 2023-24 సంవత్సరాలలో చేపట్టిన పలు పనుల నాణ్యత,కూలీల హాజరు,పని ప్రదేశాల్లో సౌకర్యాలు వేతనాలు వంటి అంశాలను కేంద్ర బృందసభ్యులు పరిశీలించారు. భూగర్భ జలవనరుల శాఖ అధికారి(సైంటిస్ట్) కే.రాంబాబు ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి మండలంలోని 10 గ్రామపంచా యతీలలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టిన నీటి కుంటలు,ఇంకుడు గుంతలు,మినీ కుంటలు తదితర భూగర్భ జలాలకు సంబంధించిన పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ డిఆర్డిఏ కార్యాలయ అధికారులు మధు,కుమార్,ఏపీఓ రజియా సుల్తానా సదానందం,ఈసీ మధు,టిఏ రాజమల్లు,టిఏ కుమార్,తిరుమల్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్లు చెట్టి సత్యనారాయణ లింగాల రాజేందర్,భూక్యా భూమా పంచాయతీ కార్యదర్శులు హరీష్, విద్యాలత,నరేష్ లు మూడు బృందాలుగా ఏర్పడి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్,జూలై07(సూర్య రేఖ) :** గూడెం గ్రామ ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) అధ్యక్షులు మండేపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి,ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. అనంతరం గూడెం మాదిగ సంఘం సభ్యుల సమక్షంలో అధ్యక్షులైన మండేపల్లి మహేందర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటిపెల్లి శంకర్,సడిమెల బాలయ్య,కొమ్ము బాలయ్య పొన్నాల బాబు,దండు దేవయ్య,గద్దల కిషన్,బట్టు రాజనర్సు,బట్టు రాజయ్య తంగల పెల్లి మల్లేష్,తాటి పెల్లి రణధీర్,నర్సయ్య,దండు శంకర్, జంగాపెల్లి బుధయ్య,నర్సయ్య,కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రస్థాన్‌లో సెంట్రల్ లైటింగ్ పనులకు శ్రీకారం

**పనులను ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్**



**మంచిర్యాల,జులై07(సూర్య రేఖ)** ఇందారం గ్రామ ఖబ్రస్థాన్‌లో సెంట్రల్ లైటింగ్ పనులకు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ శ్రీకారం చుట్టారు. రాష్ట్ర మైనింగ్,కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని ఖబ్రస్థాన్‌లో సెంట్రల్ లైటింగ్ పనులకు మంజూరైన రూ. 2.50 లక్షల నిధులతో సోమవారం యూత్ కాంగ్రెస్ చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ పనులను ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి,మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు స్థానిక గ్రామస్థులు,నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు ఇమామ్ జియా ఉల్ హాఖ్, మసీదు ప్రెసిడెంట్ యూసుఫ్,వైస్ ప్రెసిడెంట్ అన్వర్ అలీ,జనరల్ సెక్రెటరీ జహీరుద్దీన్,క్యాషియర్ మొయిజుద్దీన్,గ్రామ ప్రముఖులు రఫీక్ ఖాలిద్,ఆరీఫ్,ఫసియొద్దీన్,నవాజ్,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం





**విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నుల పంపిణీ**
**సీఐ శశిధర్ రెడ్డి,ఎంఈఓ దత్తు ప్రసాద్**

**మందమర్రి,జూలై07(సూర్య రేఖ)**దివంగత అసోసియేట్ లింగయ్య స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయం ప్రశంసనీయమని సిఐ శశిధర్ రెడ్డి,మండల విద్యాధికారి దత్తు ప్రసాద్‌లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఒర్రెగడ్డ ప్రాంతంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో లింగయ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతుందని తెలిపారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాల నుండి మొదలుకొని నోటుబుక్కులు కూడా ఉచితంగా అందజేయడమే కాకుండా మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు.గత మూడు దశాబ్దాల క్రితం చదివించడానికి తల్లిదండ్రులు చాలా కష్టపడేవారని కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయని పాఠ్యపుస్తకాలు నుండి మొదలుకొని మధ్యాహ్నం భోజనం వరకు ప్రభుత్వ పాఠశాలలోనే సమకూరుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా లింగయ్య లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థులకు చేయూతగా విద్యాసామాగ్రిని అందజేయడం గొప్ప విషయమని తాము కూడా కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నామని,తన సోదరుని జ్ఞాపకార్థం విద్యాసామాగ్రిని అందజేస్తున్న సోదరుడు ప్రశంసనీయమని అన్నారు.విద్యార్థి దశలో చెడు అలవాట్లకు ఎవరు కూడా బానిసలు కావద్దని వాటి జోలికి వెళ్ళవద్దని సూచించారు.మహిళా విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు ఫోన్ చేయాలని లేని పక్షంలో తల్లిదండ్రుల ద్వారా సమాచారం అందించాలని చెప్పారు.దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని విషయాన్ని విస్మరించవద్దని చెప్పారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చేయాలన్నారు.అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులతో పాటు పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం పద్మజ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాం వెంకటేశ్వర్లు చిలుముల శ్రీనివాస్,జి రమేష్,బీమ్ పుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొహర్రం వేడుకలు







**పీర్ల చావిళ్ల వద్ద పండుగ వాతావరణం**
**భక్తి శ్రద్ధలతో పీర్ల ఊరేగింపు ఉత్సవం**
**చిందులు వేస్తూ యువత సంబరాలు**

**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలో పది రోజుల పాటు ఘనంగా జరిగిన మొహర్రం (పీర్ల పండుగ) వేడుకలు పదవరోజు (యౌమీ అషురా) తో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి.హిందూ,ముస్లింలు తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా గ్రామాల్లో పీర్ల సవారీ ఉత్సవాన్ని బ్రహ్మాండంగా జరుపుకున్నారు. పట్టణంలో వీధుల గుండా పీర్లను ఊరేగించారు. పీర్ల చావిళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలిజా,మటికలతో ఫతేహాలు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలు కుల మతాలకతీతంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. మొహర్రం నెల ప్రారంభంలో పీరీలను ఆశుర్ ఖానాలో కూర్చోబెట్టి పది రోజుల పాటు ఆశుర్ ఖానా వద్ద గుండం ఏర్పాటు చేసి గుండం చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ అసేయ్ దూలా అంటూ చిందులు తొక్కుతూ యువకులు సంబురాలు జరుపుకున్నారు.పీర్ల పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి.చావిళ్ళ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పీరీలకు కుడుకలు దట్టీలు సమర్పించి పూజలు చేశారు. పదవ రోజు (యౌమీ అషురా) పీరీలను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా భక్తుల కోలాహలం మధ్యన ఏటికి తరలించి వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ పీర్ల సవారీ ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శశిధర్ రెడ్డి ఎస్ఐ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో బందోబస్తుగా పోలీసులను ఏర్పాటు చేశారు.

# పని గంటల పెంపుపై చికాగోస్ఫూర్తితో తిప్పికొడతాం

**దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయండి**
**కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**

**మందమర్రి,జులై07(సూర్య రేఖ)** కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. శాంతిఖని గనిపై సోమవారం ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకట స్వామితో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ..కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ లో పని గంటల పెంపును సూచించిన దానిని ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి వంత పాడుతూ పని గంటల పెంపుపై జీవో ఇవ్వడం సరైంది కాదని,ఇది చికాగో అమరుల స్ఫూర్తిని కించపరచడమేనని అన్నారు. ఈ లేబర్ కోడ్ లు కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని కార్మిక వర్గానికి ఏమాత్రం మేలు చేసేలా లేవన్నారు.కార్మిక సంఘాలకు నిర్వీర్యం చేసి కార్మికుల తరపున ప్రశ్నించకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని వేతన ఒప్పందాలకు గుర్తింపు సంఘానికి 51 శాతం ఓటింగ్ కావాలనలనడం సరైనది కాదని ఈ చట్టాలు చేసిన ప్రభుత్వానికే 51 శాతం ఓట్ల మెజార్టీ రాలేదని విమర్శించారు. బొగ్గు రంగమే కాకుండా దేశవ్యాప్తంగా రైతులు అన్ని పరిశ్రమల సంఘటిత సంఘటిత అన్ని రంగాలలో చేస్తున్న ఈ సమ్మెకు



సింగరేణిలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జెఏసి నాయకులు చిప్ప నర్సయ్య,దాగం మల్లేష్,కుక్కల ఓదెలు,సిఐటియు నాయకులు దాసరి తిరుపతి గౌడ్,జడల ప్రవీణ్, హనుమంత రావు,దాడి రమేష్,మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ఘనంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ ఆధ్వర్యంలో పీర్ల పండుగ







**అందోల్,జులై07(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ ఆధ్వర్యంలో ఘనంగా పీర్ల పండుగ జరుపుకున్న మైనార్టీ సోదరులు కులమతాలకతీతంగా అందరు గ్రామ ప్రజలు కలిసి మెలిసి అన్నదమ్ములవలే మజ్జ దూల అయదోష్ ఆడుతూ పీర్ల సవరులను పురవీధుల గుండా ఊరేగించుకుంటూ భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం దట్టిల సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో యువకులు సోదర సోదరీమణులు పాల్గొని ఘనంగా పండగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ రోషన్,మాజీ ఇందూర్ సొసైటీ కోపరేట్ చైర్మన్ నజీర్, రాయికోడ్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు హఫీజ్ పాటిల్,హమీద్ చాంద్ పాషా,మారుతి,రఫిక్,గ్రామ పెద్దలు సోదర సోదరీ మణులు కులమతలకు అతీతంగా పీర్ల పండుగను ఘనంగా ఆటపాటలతో జరుపుకున్నారు.

## ములుగులో టెన్షన్

**వరంగల్ :** ములుగు జిల్లాలో టెన్షన్ టెన్షన్.. నెలకొంది. కాంగ్రెస్ లబ ఃఖీా వార్‌గా మారింది రమేష్ అనే యువకుడి ఆత్మహత్య. పోటాపోటికి నిరసనలకు పిలుపునిచ్చాయి ఇరుపార్టీలు. దీంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇంటి కోసం రమేష్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకోవడం రాజకీయ దుమారం రేపుతున్నది. నేడు బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఃఖీాను అడ్డుకునేందుకు చలోములుగుకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. నేడు మంత్రుల పర్యటనతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకింది. దీంతో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు పోలీసులు. ఈ నెల 31వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ాఖ శబరీష్ తెలిపారు. నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాల పై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ములుగుకు వచ్చే అన్ని దారులలో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు.కాగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేశ్ (29) హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన ఆయన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తనపేరు లేకపోవడంపై మనస్థాపం చెందాడు. అధికారులను, స్థానిక నాయకులను సంప్రదించినా చుక్కెదురైంది. దీంతో ఎవరెవరికి ఇళు వచ్చాయనే అంశంపై 'చల్వాయి సమాచారం' అనే వాట్సాప్ గ్రూపులో స్థానిక కాంగ్రెస్ నాయకులకు రమేశ్ మధ్య వాదోపవాదాలు జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం పస్రా పోలీసులు రమేశ్ ఇంటికి వచ్చి ఇతరులను కించపరిచే పోస్టులు పెట్టొద్దని హెచ్చరించి వెళ్లారు.పోలీసులు అతడి ఫోన్‌ను తీసుకెళ్లారని గ్రామస్థులు చెబుతుండగా, తాము తీసుకోలేదని పోలీసులు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం రమేశ్ ఇంట్లో ఉరి వేసుకున్నారు. 'నాపై తప్పుడు కేసు పెట్టడంతో మనస్తాపంతో చనిపోతున్నా. అమ్మమ్మ, చిన్నమ్మలు క్షమించాలి' అని సూసైడ్ నోట్ రాసి తనువు చాలించాడు. ఈ అంశం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకోవడంతో జిల్లాలో ఉద్రిక్తతలకు దారి తీసింది.

## ఇంకా దొరకని 8 మంది ఆచూకీ



**హైదరాబాద్ :** గాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు. సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లిడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి. ఒకే ఒక్క అస్తిక ఇచ్చినా, అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మలు శాంతించేలా చూస్తామని కుటుంబసభ్యులు రోదిస్తూ వేడుకుంటున్నారు.ప్రమాదస్థలిలోని శిథిలాలను అధికారులు జల్లెడ పట్టారు. మట్టిని కూడా తవ్విపోశారు. ఎట్టకేలకు పదుల సంఖ్యలో ఎముకలు, ఇతర అవశేషాలను సేకరించారు. డీఎన్?ఏ పరీక్షలకు పంపారు. ఆ ఫలితాలను రక్తసంబంధీకుల డీఏఎన్? తో మ్యాచ్? చేస్తున్నారు. తొమ్మిది మంది ఆచూకీ దొరక్కపోగా.. వారిలో కేవలం ఒకే ఒక్కరి డీఎన్?ఏ అవశేషాలతో సరిపోయింది. దొరికిన ఎముక యూపీకి చెందిన చికెన్? సింగ్ దేనని అధికారులు ప్రకటించారు. మిగతా ఎనిమిది మంది గురించి నిర్ధారించాల్సి ఉంది. ప్రమాదస్థలిలో సేకరించిన అవశేషాలు, ఎనిమిది మంది కుటుంబసభ్యుల నుంచి రెండు దఫాలుగా తీసుకున్న బ్లడ్? శాంపిల్స్? కు సంబంధించిన విశ్లేషణ కొనసాగుతోంది. 'ఏదో ఒక గురుతు ఇవ్వండి. ఒకే ఒక్క అస్తికయినా మాకు చాలు. మా కుటుంబసభ్యుడిని తలచుకొని తనివితీరా ఏడుస్తాం. అలా కాకుండా చనిపోయారని ప్రకటిస్తే, ఆ వేదన మేం భరించలే'మంటూ వారి కుటుంబ సభ్యులు, బంధువులు చెబుతున్నారు

# బిజినెస్

## ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ స్థానం?



దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరస్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు.అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక మ్యాగజైన్ ఫోర్బ్స్ జూలై 2025 నెలకు ప్రపంచ అత్యంత ధనవంతుల జాబితాను విడుదల చేసింది. దీనిలో ముఖేష్ అంబానీ ఈసారి కూడా దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం సంపద 116 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 9.5 లక్షల కోట్లతో ఆయన ఆసియాలో అత్యంత ధనవంతుడు. ఈ ధనవంతుల జాబితాలో ముఖేష్ అంబానీ తర్వాత దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 67 బిలియన్ డాలర్లతో రెండవ స్థానంలో ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో కొన్ని హెచ్చుతగ్గులు ఖచ్చితంగా ర్యాంకింగ్‌ను మార్చాయి. కానీ అతను దేశంలో రెండవ ధనవంతుడు. అతని వ్యాపారం మౌలిక సదుపాయాల నుండి పోర్టులు, పవర్ వరకు ఉంటుంది. ఫోర్బ్స్ మ్యాగజైన్ జాబితాలో మూడవ స్థానంలో టెక్నాలజీ రంగంలో ప్రసిద్ధ వ్యక్తి, ఎజూ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం అతని మొత్తం సంపద వి38 బిలియన్లుగా అంచనా వేశారు. దీని తరువాత నాల్గవ స్థానంలో సావిత్రి జింగ్, ఆమె కుటుంబం ఉన్నారు. వీరి సంపద వి37.3 బిలియన్లుగా నివేదించింది. దిలీప్ సంఘ్వి 26.4 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉన్నారు. సీరం ఇన్స్టిట్యూట్ కు చెందిన సైరస్ పూనావాలా 25.1 బిలియన్ డాలర్లతో ఆరవ స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన కుమార్ మంగళం బిర్లా 22.2 బిలియన్ డాలర్లతో ఏడవ స్థానంలో ఉన్నారు. లక్ష్మీ మిట్టల్ 18.7 బిలియన్ డాలర్లతో ఎనిమిదవ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ దేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో డిమార్ట్‌కు చెందిన రాధాకిషన్ దమాని తొమ్మిదవ స్థానంలో ఉన్నారు. అతని సంపద వి18.3 బిలియన్లుగా అంచనా. ఆర్సెలర్ మిట్టల్‌కు చెందిన కుష్‌పాల్ సింగ్ పదవ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న మొదటి బిలియనీర్ బారన్ కుష్‌పాల్ సింగ్. డిఎల్‌ఎఫ్‌కు ఎమిరేట్స్ చైర్మన్ కుష్‌పాల్ సింగ్.

## స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు



దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడు తున్నాయి. బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటి పైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులా డుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రొనాట్ ఎల్ఎన్‌జీ, ట్రంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.

## భవిష్యత్తులో మరింత తగ్గనున్న
# బంగారం ధరలు!

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన బంగారం నిల్వలను 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉంచుకుంది. బంగారం ధర తగ్గుదల, వివిధ మార్కెట్ విశ్లేషణల ఆధారంగా కొత్త బంగారం కొనుగోళ్లు లేవు. ప్రపంచ రాజకీయ పరిస్థితులు, వడ్డీ రేటు తగ్గుదల అంచనాల కారణంగా బంగారం ధర మరింత తగ్గుతుందని ఆర్బీఐ భావిస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన వద్ద ఉన్న బంగారు నిల్వలను అలాగే కొనసాగించింది. బంగారం ధర తగ్గుదల కారణంగా కొత్తగా బంగారం కొనకూడదనే వ్యూహాన్ని అనుసరించింది. ప్రపంచ వాణిజ్యం, రాజకీయ అస్థిరత కారణంగా ఐదు సంవత్సరాలలో బంగారం ధరలు 80 శాతం పెరిగాయి. ఇటీవలి డేటా ప్రకారం.. ఈ సంవత్సరం మార్చి చివరి నుండి మే చివరి వరకు ఆర్‌బిఐ బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల వద్ద స్థిరంగా ఉన్నాయి. ఇది ఒక సంవత్సరంలో కొనుగోళ్లు లేకుండా అత్యంత పొడిగించిన కాలాన్ని సూచిస్తుంది. గతంలో 2023 అక్టోబర్-డిసెంబర్ మధ్య కాలంలో కొనుగోళ్లు నిలిపివేసింది. ఆ కాలంలో ఆర్బీఐ వద్ద 804 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వ ఉంది. వివిధ మార్కెట్ల విశ్లేషణ తర్వాత ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. సిటీ, ఫిచ్ పరిశోధన విభాగం, మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్, ×జ×జ× బ్యాంక్ ధరల అంచనాలు ట్రాయ్ ఔన్సుకు 3,445 డాలర్ల నుండి తగ్గుదలని సూచిస్తున్నాయి. ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతలలో సంభావ్య తగ్గింపు, ఖూ ఫెడరల్ రిజర్వ్ ద్వారా



అంచనా వేసిన వడ్డీ రేటు తగ్గింపులను పేర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బంగారం ధర మరింత తగ్గుతుందనే అంచనాతో ఆర్బీఐ ప్రస్తుతం బంగారం కొనుగోలు చేయకూడదని భావిస్తోంది. జూన్ మధ్యలో నిర్వహించిన వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (ఔ+జ) సర్వే ప్రకారం.. సెంట్రల్ బ్యాంకర్లు బంగారం పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. దాదాపు సగం కేంద్ర బ్యాంకుల స్పందనలను కలిగి ఉన్న ఈ అధ్యయనంలో.. 95 శాతం మంది పాల్గొనేవారు ప్రపంచ సావరిన్ రిజర్వ్ మేనేజర్లు రాబోయే 12 నెలల్లో తమ బంగారు నిల్వలను విస్తరిస్తారని అంచనా వేస్తున్నారని సూచించింది. "సంక్షోభ సమయాల్లో బంగారం పనితీరు, ప్రభావవంతమైన పోర్ట్‌ఫోలియో డైవర్సిఫైయర్‌గా దాని ఉపయోగం, దీర్ఘకాలిక విలువ నిల్వగా దాని పాత్ర కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కలిగి ఉండటానికి మొదటి మూడు అత్యంత సంబంధిత కారణాలు" అని ఔ+జ సర్వేకు ప్రతివాదులు ఫైనాన్షియల్ డైలీ నివేదిక ప్రకారం తెలిపారు. ఔ+జ 'ట్రెండ్స్ ఇన్ రిజర్వ్ మేనేజ్‌మెంట్ 2024' సర్వే రిజర్వ్ మేనేజర్లు భౌగోళిక రాజకీయ పెరుగుదలను తమ ప్రాథమిక ఆందోళనగా భావిస్తున్నారని హైలైట్ చేసింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘర్షణలు ఆంక్షలకు నిల్వలు గురయ్యే అవకాశం ఉందని దృష్టిని ఆకర్షించాయి. ఇది విదేశీ ఆస్తులను యాక్సెస్ చేయడం, ఉపయోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఈ సందర్భంలో రిజర్వ్ మేనేజర్లు బంగారాన్ని తమ అత్యంత సురక్షితమైన పెట్టుబడి ప్రత్యామ్నాయంగా భావిస్తారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న రిజర్వ్ మేనేజర్లు తమ హోల్డింగ్‌లను ప్రత్యేక వర్గాలుగా కేటాయిస్తారు, వీటిలో తక్షణ అవసరాల కోసం లిక్విడిటీ ట్రాన్చే, మెరుగైన రాబడిని ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించిన పెట్టుబడి ట్రాన్చే ఉన్నాయి" అని సెంట్రల్ బ్యాంక్ ఇటీవలి వార్షిక నివేదికలో పేర్కొంది. ఆర్బీఐ తాజా వార్షిక నివేదిక ప్రకారం.. నికర విదేశీ ఆస్తులలో బంగారం నిష్పత్తి మార్చి 2025 చివరి నాటికి 12 శాతం పెరిగింది.

# ఇందులో ఇన్వెస్ట్ చేస్తే రెట్టింపు ఆదాయం

మంచి ఆదాయం పొందేందుకు రకరకాల మార్గాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ చాలా ఉన్నాయి. అయితే పోస్ట్ ఆఫీస్‌లో తక్కువ సమయంలో ఎక్కువ రాబడి ఇచ్చే స్కీమ్స్ కూడా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ డబ్బు సురక్షితంగా ఉండాలని, దానిపై మంచి లాభం కూడా పొందాలని కోరుకుంటారు. మీరు కూడా మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా కొంతకాలం తర్వాత రెట్టింపు అయ్యే పథకం కోసం చూస్తున్నట్లయితే, పోస్టాఫీసు ప్రత్యేక పథకం కిసాన్ వికాస్ పత్ర. ఇది ప్రభుత్వం నిర్వహిస్తున్న పొదుపు పథకం. దీనిలో మీ డబ్బు నిర్ణీత సమయంలో రెట్టింపు అవుతుంది. కిసాన్ వికాస్ పత్ర అనేది పోస్టాఫీసు ప్రభుత్వ పథకం. ఇది పెట్టుబడిదారుల డబ్బు రెట్టింపు అవుతుందని హామీ ఇస్తుంది. మీరు ఈ రోజు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే మీ పెట్టుబడి 115 నెలల్లో (9 సంవత్సరాల 7 నెలలు) రెట్టింపు అవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే, దీనిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి మీకు ఎక్కువ డబ్బు అవసరం లేదు. మీరు ఈ పథకంలో కేవలం రూ. 1000తో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. ఈ పథకంలో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. అంటే, మీరు మీకు కావలసినంత డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. కిసాన్ వికాస్ పత్ర పథకంలో మీకు వార్షిక ప్రాతిపదికన 7.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 115 నెలలు. అంటే, మీరు దీనిలో డబ్బు పెట్టుబడి పెడితే ఈ కాలం తర్వాత మీ డబ్బు మీకు రెట్టింపుగా తిరిగి వస్తుంది. ఉదాహరణకు, మీరు రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే, మెచ్యూరి టీ తర్వాత మీకు రూ. 2 లక్షలు వస్తాయి. అదేవిధంగా, మీరు రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ తర్వాత మీకు రూ. 10 లక్షలు వస్తాయి. చాలా కాలం పాటు సురక్షితమైన పెట్టుబడిని కోరుకునే వారికి ఈ పథకం ప్రత్యేకమైనది.ఈ పథకం మరో ప్రత్యేకత ఏమిటంటే మీరు మీ పిల్లల కోసం కూడా దీనిలో పెట్టుబడి పెట్టవచ్చు. మీ బిడ్డకు 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే,



మీరు వారి పేరు మీద కిసాన్ వికాస్ పత్ర అకౌంట్‌ను కూడా తెరవవచ్చు. పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయడానికి ఇది మంచి మార్గమనే చెప్పాలి. ఈ పథకంలోని డబ్బు పూర్తిగా సురక్షితం. ఎందుకంటే ఇది ప్రభుత్వ హామీతో వస్తుంది. మీరు మీ సమీప పోస్టాఫీసుకు వెళ్లడం ద్వారా ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం సులభంగా ప్రారంభించవచ్చు. మీరు చిన్న మొత్తంతో ప్రారంభించినా లేదా పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినా ఈ పథకం మీకు సరైనది. కిసాన్ వికాస్ పత్రలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం చాలా సులభం. మీరు మీ దగ్గరలోని పోస్టాఫీసుకు వెళ్లాలి. అక్కడ మీరు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు వంటి కొన్ని ముఖ్యమైన పత్రాలను సమర్పించాలి. దీని తర్వాత మీరు రూ. 1000 నుండి ఏదైనా మొత్తాన్ని పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడి పెట్టిన తర్వాత మీకు ఒక సర్టిఫికేట్ లభిస్తుంది. అది మీ పెట్టుబడికి రుజువుగా ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత మీరు మీ డబ్బును సులభంగా ఉపసంహరించుకోవచ్చు.

# స్పోర్ట్స్

# పృథ్వీ షా సంచలన నిర్ణయం

టీమిండియా యువ ఆటగాడు పృథ్వీ షా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. క్రికెటర్‌గా తనకు గుర్తింపునిచ్చిన ముంబైతో బంధాన్ని తెంచుకున్నాడు. తదుపరి (2025-26) దేశవాళీ సీజన్ కోసం మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాడు. షా ఇటీవలే కోసం ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు దరఖాస్తు చేసుకోగా, తాజాగా అది జారీ అయ్యింది. షా క్రమశిక్షణారాహిత్యం కారణంగా గత సీజన్‌లో ముంబై రంజీ జట్టులో స్థానం కోల్పోయాడు. అయితే డిసెంబర్ 14న జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ ఫైనల్‌లో మాత్రం ఆడాడు. ఆ మ్యాచ్ షా రాణించనప్పటికీ ముంబై ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో మధ్యప్రదేశ్‌పై విజయం సాధించింది. ఇదే షాకు ముంబై తరఫున ఆఖరి మ్యాచ్. షా ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు రాసిన లేఖలో ఇలా పేర్కొన్నాడు. క్రికెటర్‌గా తనకు జన్మనిచ్చిందని అన్నాడు. తనకు ఇచ్చిన అవకాశాలకు కృతజ్ఞతలు తెలిపాడు. మహారాష్ట్రకు ఆడే ఆశాజనకమైన అవకాశాన్ని కాదనుకోలేకపోయానని తెలిపాడు. ఈ మార్పును (ముంబై నుంచి మహారాష్ట్రకు) తన క్రికెట్ ప్రయాణంలో ముందడుగుగా అభివర్ణించాడు. ఇది తన అభివృద్ధికి దోహదపడుతుందని నమ్ముతున్నానని అన్నాడు.



25 ఏళ్ల పృథ్వీ షా కెరీర్ హీన దశలో ఉన్నప్పుడు ఈ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ముంబై తరఫున అవకాశాలు దాదాపుగా కనుమరుగు కావడంతో ఈ సాహసం చేశాడు. సహజంగా క్రికెటర్లకు ముంబై తరఫున ఆడుతుంటేనే జాతీయ జట్టులో అవకాశాలు వస్తుంటాయి. అలాంటిది షా ముంబైని వీడి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు. 2018లో టీమిండియా తరఫున అరంగేట్రంలోనే సెంచరీ చేసి భవిష్యత్ తారగా కీర్తించబడిన షా.. వివాదాలు, ఫిట్‌నెస్, పేలవ ఫామ్ కారణంగా జాతీయ జట్టుకు దూరమయ్యాడు. ఇవే కారణాలుగా అతను దేశవాళీ జట్టులోనూ చోటు కోల్పోయాడు. షాను తాజాగా ముగిసిన ఐపీఎల్‌లోనూ ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. షా కెరీర్ ప్రస్తుతం అగమ్యగోచరంగా ఉంది. ఈ దశలో అతను ముంబైని వీడి మహారాష్ట్రకు ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. షా తదుపరి దేశవాళీ సీజన్‌లో మరో టీమిండియా యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఆడతాడు. రుతురాజ్ మహారాష్ట్రకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అన్నీ కుదిరితే షా, రుతురాజ్ మహారాష్ట్ర తరఫున ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు.

## కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ.. కొద్దిలో లారా రికార్డు మిస్!

సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డుల హోరును మరవకముందే మరో క్రికెటర్ చరిత్ర సృష్టించాడు. కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు వియాన్ మల్డర్ జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో మల్డర్ విధ్వంసక బ్యాటింగ్‌తో దడ పుట్టించాడు. దాంతో, సఫారీల తరఫున టెస్టుల్లో అత్యధిక స్కోర్ బాదిన ఆటగాడిగా నిలిచాడు. 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే బ్రియాన్ లారా పేరిట ఉన్న రికార్డు కనుమరుగయ్యేది. బులవయాలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేసిన మల్డర్.. శతకంతో సంతృప్తి చెందలేదు. ద్విశతకం తర్వాత మరింత రెచ్చిపోయిన సఫారీ సారథి వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డుకు చేరువయ్యాడు. అతడి జోరు చూస్తే 11 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌పై లారా 400లతో నెలకొల్పిన స్కోర్ బద్దలవ్వడం ఖాయం అనిపించింది. క్రికెట్ పండితులు సైతం మల్డర్ అత్యధిక స్కోర్‌తో కొత్త చరిత్ర లిఖిస్తాడని అనుకున్నారు. కానీ, అతడు మాత్రం అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే.. కరీబియన్ లెజెండ్ రికార్డు కనుమరుగయ్యేది. క్రీజులో పాతుకుపోయి జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన మల్డర్ 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు సాధించాడు.

**టెస్టుల్లో అత్యధిక స్కోర్**

బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 400 నాటౌట్, 2004లో ఇంగ్లండ్‌పై.

మాథ్యూ హెడెన్(ఆస్ట్రేలియా) - 380 పరుగులు, 2003లో జింబాబ్వేపై.

బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 375 పరుగులు, 1994లో ఇంగ్లండ్‌పై.

మహేళ జయవర్ధనే(శ్రీలంక) - 374 పరుగులు, 2008లో దక్షిణాఫ్రికాపై.



వియాన్ మల్డర్ (దక్షిణాఫ్రికా) - 367 నాటౌట్, 2025లో జింబాబ్వేపై.

## బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.. లార్డ్స్ టెస్ట్ కోసం డేంజరెస్ బౌలర్‌ను దించుతున్న ఇంగ్లండ్..!



బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది. ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య ఛేదనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.



# దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "దీర్ఘాయుష్మాన్ భవ". ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్దమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..'కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు. నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. "చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ఫ్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం" అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జె మిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

# 'కుబేర'... ఇదే టాప్



ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన 'తమ్ముడు' సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన 'కన్నప్ప' తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా 'కన్నప్ప' ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన 'కుబేర' లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం 'కుబేర' తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.



# రామాయణ' కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మొత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయి పల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది. రామాయణ సినిమాలో లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించను న్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. ఓ



# ఆ క్రికెటర్‌తో అనవసరంగా డేటింగ్ చేసా..

టాలీవుడ్ లో ఈ అమ్మడు ఓ హాట్ బ్యూటీ. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది. హీరోయిన్ గా రాణిస్తూనే స్పెషల్ సాంగ్స్ తో అదరగొట్టింది. నిజానికి హీరోయిన్ గా కంటే స్పెషల్ సాంగ్స్ తోనే ఎక్కువ పాపులర్ అయ్యింది ఈ వయ్యారి భామ. కెరీర్ బిగినింగ్ లో ఈ చిన్నది పలు యాడ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితం అయ్యింది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోలతో స్టెప్పులేసింది.. అలాగే స్టార్ క్రికెటర్స్ తో ఎఫైర్స్ పెట్టుకుంది ఈ భామ. తాజాగా ఆమె స్టార్ క్రికెటర్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంతకూ ఆ భామ ఎవరంటే.. రాయ్ లక్ష్మి 2005లో తమిళ చిత్రం "కర్క కసదర"తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది కన్నడ చిత్రం "వాల్మీకి" లో శివ రాజ్‌కుమార్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో "కంచనమాల కేబుల్ టీవీ" (2005), "నీలి మేఘం" (2012), "బలుపు" (2013) వంటి చిత్రాలలో నటించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, బాలకృష్ణలాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. నటి రాయ్ లక్ష్మీ మహేంద్ర సింగ్ ధోనితో తనకు గతంలో ఉన్న రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాయ్ లక్ష్మీ ధోనితో తన సంబంధాన్ని "ఒక మచ్చ" గా అభివర్ణించింది. భవిష్యత్తులో తన పిల్లలు ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తాను ఎలా సమాధానం చెప్పాలోనని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ధోనితో తనకు సంబంధం ఉందని వచ్చిన వార్తలను తాజాగా తవ్వి తీస్తున్నారని, ఇంటర్నెట్‌లో ఈ విషయాలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయని రాయ్ లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. ఈ పిచ్చి ప్రచారాన్ని దూరం పెట్టాలని కోరింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా..

## ఓటీటీ, థియేటర్‌లో సందడి చేయనున్న సినిమాలేంటి?

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. 'మొగలిరేకులు' ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే 'సూపర్ మ్యాన్' మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 – మూన్ వాక్ (మలయాళం మూవీ – జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హోలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( జీ5 తెలుగు), జులై 9 –బల్లార్డ్ (ఇంగ్లీష్ సిరీస్ – ప్రైమ్ వీడియో), రిఫార్మ్‌డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి. జులై 10 – 7 బియర్స్ (యానిమేటెడ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), బ్రిక్ (నెట్ ఫ్లిక్స్), ఏ బ్రదర్ అండ్ సెవెన్ సిబ్లింగ్స్ (నెట్ ఫ్లిక్స్), జులై 11 – నరివెట్ట (సోనీ లివ్), ఆప్ జైసా కోయి (నెట్ ఫ్లిక్స్), కలియుగం (సన్ నెక్స్ట్), మిస్టర్ అండ్ మిస్ బ్యాచిలర్ (మనోరమ మ్యాక్స్), కర్కి (సన్ నెక్స్ట్), మిస్టర్ రాణి (లయన్స్ గేట్ ప్లే), స్పెషల్ ఓపీఎస్ (జియో హాట్ స్టార్), ఏ మోస్ట్ కాప్స్ (నెట్ ఫ్లిక్స్), ఫోర్ ఇయర్స్ లేటర్ (లయన్స్ గేట్ ప్లే), మేడ్ యాజ్ డెస్టినేషన్ వెడ్డింగ్ (నెట్ ఫ్లిక్స్), ది రియల్ హౌస్ వైవ్స్ ఆఫ్ ఆరెంజ్ కంట్రీ సీజన్ 9 (జియో హాట్ స్టార్), డ్రాప్ (ప్రైమ్ వీడియో), నోబు (ప్రైమ్ వీడియో), పేవ్‌మెంట్స్ , సావరిన్ (ప్రైమ్ వీడియో), జులై 13 – బ్యూరీడ్ ఇన్ ద బ్యాక్ యార్డ్ సీజన్ 6 (జియో హాట్ స్టార్) చిత్రాలు స్ట్రీమ్ కానున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,